
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
గురువారం 4 జనవరి 2018



కలెక్టర్ రఘునందన్‌రావుకు పదోన్నతి



కార్యదర్శి హోదా

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : కలెక్టర్ రఘునందన్ రావుకు పదోన్నతి లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారైన ఆయనకు బుధవారం ప్రభుత్వం కార్యదర్శిగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2002 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రఘునందన్‌రావు 2015 జనవరి 13న ఉమ్మడి జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. జిల్లాలో సుధీర్ఘకాలం పని చేసిన కలెక్టర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఇంకా కొద్దిరోజుల్లో మూడేళ్ల పదవీ కాలాన్ని పూర్తిచేసుకోనున్నారు. జిల్లా పునర్విభజన, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, ప్రభుత్వ పథకాల అమలులో ఆయన కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా భూరికార్డుల ప్రక్షాళన జిల్లాలో పకడ్బందీగా చేపట్టి ప్రభుత్వం నుంచి ప్రశంసలు పొందారు. ఇదిలాఉంటే రఘునందన్ రావుకు పదోన్నతి లభించడంతో ఆయన్ని ప్రభుత్వం కీలక పోస్టులో నియమించే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.



2.65 లక్షల ఎకరాలు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనలో రోజుకో కొత్త విషయం వెల్లడవుతోంది. జిల్లాలో అత్యధికంగా వ్యవసాయేతర భూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తంగా 2.65లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు లెక్క తేల్చారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో అధికంగా 32,504 ఎకరాలు ఉండగా, అమనగల్లులో అత్యల్పంగా 621 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు పారిశ్రామికాభివృద్ధిని పెంచడానికి దోహదపడతాయి. ఇప్పటికే నగర శివారులో ఖాళీగా ఉన్న భూములు ప్రభుత్వానివే కావడంతో వీటిని పరిశ్రమలకు ఉపయోగించుకోవాలని సర్కార్ యోచిస్తోంది..

- జిల్లాలో వ్యవసాయేతర భూముల గుర్తింపు
- భూరికార్డుల ప్రక్షాళనలో వెల్లడి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో అధికంగా 32,504 ఎకరాలు
- ఆమనగల్లులో అత్యల్పంగా 621 ఎకరాలు

3 లో



నీటి బకెట్‌లో పడి బాలుడి మృతి



యశ్వంత్ (ఫైల్)

3

ఇకనైనా కనికరించండి!

19

ఫార్మా కంపెనీకి భూములిచ్చేది లేదు

3



- సబ్సిడీ విత్తనాలకు మంగళం
- అదును దాటుతున్నా.. నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- విత్తనాల కోసం రైతన్నల ఎదురుచూపులు
- అందుబాటులోలేని ఉద్యానవన శాఖ అధికారులు

వివరాలు 7 లో

ఈ సారీ..



రాయితీ విత్తనాలు లేనట్టే?

రబీ సీజన్ దాటి పోతున్నా సబ్సిడీపై కూరగాయ విత్తనాల జాడే లేదు. ఉద్యానవన శాఖ అధికారులు సబ్సిడీపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించి నకిలీ బారిన పడుతున్నారు. కూరగాయ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతున్న సర్కార్ సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందించడంలో విఫలమవుతోంది.

'మిషన్ భగీరథ' పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఔటర్ పరిధిలోని 51 గ్రామాలకు ఇంటింటికీ నల్లా నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 30 ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకుల నిర్మాణం చేపట్టింది. దీని కోసం రూ.19.7కోట్ల నిధులను మంజూరు చేసింది. నిర్మాణ పనులు డిసెంబర్ నాటికే పూర్తి కావాల్సి ఉంది. కానీ అధికారుల అలసత్వంతో ఒక్క ట్యాంకు నిర్మాణం కూడా పూర్తి కాలేదు. నిర్మాణాలు పూర్తి కావడానికి ఇంకా నాలుగు నెలలు పడుతుందని అధికారులు అంటున్నారు. వచ్చే వేసవి నాటికైనా ఇంటింటికీ తాగునీరు అందేనా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు..

నత్తకు నడక నేర్పేలా..

వివరాలు 7 లో

- సా..గుతున్న 'మిషన్ భగీరథ' పనులు...
- ముగిసిన గడువు
- 51 గ్రామాల్లో 30 ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకుల పనులు
- నిర్మాణాలకు రూ.19.7 కోట్ల నిధుల మంజూరు
- ఒక్క ట్యాంకు కూడా పూర్తికాని వైనం
- ఇంటింటికీ నల్లా నీటికి మరో నాలుగు నెలలు ఆగాల్సిందే.. : అధికారులు





ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

త్వరలో పరిగి బస్టాండ్ ఆధునికీకరణ

▸▸ రోజుకు రూ.28 లక్షల ఆదాయం ▸▸ డీవీఎం భవానిప్రసాద్



వికారాబాద్ అర్బన్: ఆర్టీసీ బస్‌స్టేషన్ల ఆధునీకీకరణలో భాగంగా జిల్లాలోని ఇప్పటికే తాండూరు బస్ స్టేషన్ అభివృద్ధి చేశాం. ప్రస్తుతం పరిగి బస్ స్టేషన్‌ను ఆధునీకరించే పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఆ తరువాత వికారాబాద్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ఆర్టీసీ 50 శాతం నిధులు ఖర్చు చేస్తే స్థానిక ఎమ్మెల్యే 50 శాతం నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. మూడు డిపోల పరిధిలో రోజూ 269 బస్సులు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రస్తుతం పరిగి డిపోలో మొత్తం 85 బస్సులు ఉండగా, వాటిలో 65 ఆర్టీసీవి కాగా, 20 అద్దె బస్సులున్నాయి. తాండూరు డిపోలో మొత్తం 104 బస్సులు ఉండగా, వాటిలో ఆర్టీసీవి 74 బస్సులు కాగా, అద్దె బస్సులు 30 ఉన్నాయి. వికారాబాద్ డిపోలో మొత్తం 80 బస్సులు ఉంటే, వాటిలో 54 ఆర్టీసీ బస్సులు ఉండగా, 26 అద్దె బస్సులు ఉన్నాయి. ప్రయాణీకుల సౌలభ్యం కోసం తాండూరు నుంచి నాలుగు ఏసీ బస్సులను తిప్పడం జరుగుతోంది. ఈ డిపోలో 9 డీలక్స్, 9 ఎక్స్‌ప్రెస్, 73 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. పరిగి డిపోలో 28 ఎక్స్‌ప్రెస్, 57 పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. మూడు డిపోలలో కలిపి 210 పల్లె వెలుగు బస్సులు తిరుగుతున్నాయి. బస్సులు రోజుకు 99 వేల కిలోమీటర్లు తిరుగుతూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ఒక రోజుకు మూడు డిపోల్లో ఆదాయం రూ.28 లక్షల వరకు సమకూరుతోంది. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాకు చెందిన డిపోలు లాభాల్లో ముందు వరుసలో ఉన్నాయి. తాండూరు, పరిగి నుంచి దూర ప్రాంతాలైన గుడివాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, శ్రీశైలం, ఒంగోలు, కుంట, దంతెవాడ ప్రాంతాలకు బస్సులు నడిపిస్తున్నారు. అదే విధంగా జిల్లాలో పల్లె వెలుగు మినీ బస్సుల కోసం నాలుగు ప్రతిపాదనలు, సూపర్ లగ్జరీ కోసం మరో నాలుగు బస్సులు ప్రతిపాదనలు పంపించాం. ఆ బస్సులు వచ్చిన తరువాత ఆయా రూట్లలో ఈ బస్సులను నడుపుతాం. రవాణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు బస్‌స్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫామ్‌లను పునరుద్ధరించాం. పరిగి డిపో అభివృద్ధికి ఆ ప్రాంత ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి రూ.20 లక్షలు కేటాయించారు. ఈ నిధులకు మరో రూ.20 లక్షలు చేర్చి ఆ బస్టాండ్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నాం. అదే విధంగా వికారాబాద్ బస్టాండ్ ఆధునీకరణ కోసం కూడా కృషి చేస్తున్నాం. ఆర్టీసీ కొత్తగా చేపట్టిన ఆత్మీయ పలకరింపు అనే కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోంది. ప్రయాణికులతో మాట్లాడే విధానం బస్సులోకి ప్రయాణీకులను పిలిపించుకుని ఎక్కించుకోవడం చేస్తారు. అలాగే ఈ ఆత్మీయ పలకరింపుతో ప్రయాణీకులకు దగ్గరయ్యే ఆలోచన చేస్తున్నాం. వికారాబాద్ బస్టాండ్ పట్టణానికి దూరంగా ఉన్నట్లు ఉండడం వల్ల అక్కడ ఒక హోంగార్డును నియమిస్తాం. బస్టాండ్ ఆవరణలో పార్కింగ్‌కు టెండర్ పిలిచి పార్కింగ్ ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్టాండ్‌లో మినీ సినిమా హాల్స్ నిర్మాణమనేది ఇంకా మన జిల్లా వరకు రాలేదు. ప్రస్తుతం ఎంజీబీఎస్, జేబీఎస్ బస్‌స్టేషన్‌లలో ముందుగా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలవడం జరిగింది. అక్కడ విజయవంతమైతే మన ప్రాంతంలో ఏర్పాటు చేసే అవకాశాలుంటాయి.

తప్పని.. తిప్పలు

▸▸ వణికిస్తున్న 44వ జాతీయ రహదారి
▸▸ రోడ్డెక్కాలంటే భయపడుతున్న జనం
▸▸ రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్
▸▸ పట్టించుకోని పోలీసులు, అధికారులు

మేడ్చల్: బోయిన్‌పల్లి టూ మేడ్చల్ 44వ నెంబర్ జాతీయ రహదారి అంటే గుర్తు పట్టని వారు ఉండరు. ఈ రోడ్డెక్కి బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ రావటానికి పట్టే సమయం 20 నిమిషాలు. ఇది ఒకప్పుడు.. ప్రస్తుతం పట్టే సమయం రెండు గంటలు. రోడ్డుపై పెరిగిన వాహనాల రద్దీ ప్రస్తుతం వాహనాలు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. మేడ్చల్ నుంచి నగరానికి వెళ్లాలంటే ప్రయాణీకులు నరకయతన అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు రద్దీని నియంత్రించలేక చేతులెత్తేస్తున్నారు. మేడ్చల్ ప్రాంతం దినాదినాభివృద్ధి చెందుతోంది. బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ పట్టణం తూప్రాన్ మండలం వరకు గల జాతీయ రహదారికి ఇరువైపుల అనేక పశ్రమలు వెలువడ్డాయి. దీనికి తోడు కొత్త కాలనీలు ఏర్పడి పట్టణం అభివృద్ధి చెందిదుతోంది. దీంతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు గణణీయంగా పెరిగాయి. కేవలం సరుకులు తరలించే వాహనాలతో కనింపించే రహదారిపై ప్రస్తుతం లారీల కన్న ఎక్కువ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు కనిపిస్తున్నాయి. దీంతో ఇక్కడ ఉదయం సాయంత్రం వేళల్లో పెద్దఎత్తున వాహనాలు రోడ్డుపై రావటంతో ట్రాఫిక్ నియంత్రణ లేకుంగా పోయింది. అదేవిధంగా మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని కాళ్లాకల్, మనోహరాబాద్, మాసాయిపేట ప్రాంతాల్లో చాలావరకు పరిశ్రమలు వెలిశాయి. దీనికి తోడు తూప్రాన్ మండలం కూచారం సమీపంలో ఆలోమోటీవ్ పార్క్ ఏర్పడి పెద్ద పరిశ్రమలు అక్కడికి చేరాయి. దీంతో ఈ పరిశ్రమలకు కార్మికులను తరలించే వాహనాలు, విద్యార్థులకు క ళాశాలలకు చేరవేసే బస్సులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వస్తున్నాయి. ఉదయం వేళల్లో మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ పాఠశాలలకు విద్యార్థులను తరలించే వాహనాలు నడుస్తున్నాయి. దీంతో ఇక్కడ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు చేరి ముందుకు కదలని పరిస్థితి ఉత్పన్నమవుతోంది. పెరిగిన వాహనాల రద్దీతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య ఉండకూడదని పోలీసులు పలు చర్యలు తీసుకున్నా.. ప్రయోజనం చేకూరటం లేదని పలువురు పేర్కొంటున్నారు. బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు ఉన్న 44వ జాతీయ రహదారికి ఎలాంటి బైపాస్ లేకపోవటంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యను నియంత్రించలేక పోతున్నామని పోలీసులు వాపోతున్నారు.

ఫోకస్





ట్రాఫిక్ నియంత్రణ లేని కూడలి

కూడళ్లతోనే ట్రాఫిక్ సమస్య..

జాతీయ రహదారిపై ముఖ్య కూడళ్ల వద్ద ఇష్టానుసారంగా ప్రైవేటు వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు జామ్ అవుతోంది. సుచిత్రా సర్కిల్, దూలాపల్లిసర్కిల్, మేడ్చల్ చెక్‌పోస్ట్ సర్కిల్ వద్ద ట్రాఫిక్‌జామ్ అయి వాహనాలు గంటల తరబడి ముందుకు వెళ్లడం లేదు. ఆయా సర్కిళ్ల వద్ద కిలోమీటర్ల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయి. ఈ మూడు సర్కిల్‌లు వచ్చాయంటే రహదారిపై వాహనం నిలుపుకుని వేచి ఉండాల్సిందే. ముఖ్యంగా జాతీయ రహదారిపై నడిచే వాహనాలను త్వరగా ముందుకు వేళ్లేందుకు సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవటంతో ట్రాఫిక్ జామ్ అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ చెక్‌పోస్టు, సుచిత్ర సర్కిల్ వద్ద ట్రాఫిక్ నియంత్రించే పోలీసులు కాస్త అలసత్వం వహించినా.. గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రధానంగా సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని వాహనదారులు అంటున్నారు. సాయంత్రం 5 నుంచి 7 వరకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటోందని వాహనదారులు పేర్కొంటున్నారు.



మేడ్చల్ జాతీయరహదారిపై నిలిచిన వాహనాలు

మహిమల అమ్మ.. కట్ట మైసమ్మ

భక్తి



ఆలయ మూలవిరాట్ మైసమ్మ తల్లి

ఆమనగల్లు: పట్టణంలోని సురసుముద్రం చెరువుకట్టపై కొలువుదీరిన మైసమ్మ తల్లి మహిమ గల అమ్మగా ప్రసిద్ధిగాంచింది. కోరికలు తీర్చే కొంగుబంగారంగా నిలిచింది. శక్తి స్వరూపిణిగా వెలుగొందుతోంది. దశాబ్దాల క్రితం చెరువు కట్ట నిర్మించినప్పుడు కట్టపై భాగంలో మైసమ్మ రాతి విగ్రహాన్ని పత్రిష్టించారు. అక్కడే ఆమనగల్లు, మంగళపల్లి, విఠాయిపల్లి, చెర్క్యూర్ తదితర గ్రామాల భక్తులు పూజలు నిర్వహిస్తూ వచ్చారు. 1990లో దివంగత ఆర్ఐ సత్తయ్య అమ్మవారికి చిన్న ఆలయాన్ని నిర్మించాడు. 2001లో ఆమనగల్లు పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య సంఘం దాతల సహకారంతో మండప నిర్మాణం, కట్టపై ముఖద్వార నిర్మాణం చేపట్టి ఆలయాన్ని అభివృద్ధి చేశారు. అనతికాలంలోనే మైసమ్మ ఆలయం అభివృద్ధి చెందింది. ప్రతి మంగళ, గురు, శుక్ర, ఆదివారాల్లో ఇక్కడ ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. దసరా పండుగ సందర్భంగా మైసమ్మ ఆలయంలో నవరాత్రోత్సవాలు దేదిప్యమానంగా నిర్వహిస్తారు. ప్రతిఏటా శ్రావణమాసంలో కట్టమైసమ్మ బోనాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. శ్రీనివాసాచారి పూజారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు.

11వ వేతన సవరణ కమిటీని ఏర్పాటు చేయాలి

ఉద్యోగపర్వం

కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



ఆమనగల్లు: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన 11వ వేతన సవరణ కమిటీని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం 10వ పీఆర్సీ కాలపరిమితి 2018 జూలైతో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే పీఆర్సీ అమలులో ఆటంకాలు కలుగకుండా వెంటనే కమిషన్‌ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి పెరిగిన జీవన వ్యయాలకనుగుణంగా నూతన పీఆర్సీని అమలు చేయాలి. పీఆర్సీ కమీషన్ జాప్యం వల్ల ఇప్పటికే లోగడ ఒక పీఆర్సీని కోల్పోయాం. దీని ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు పొందలేక నష్టపోయారు. ఈ నేపథ్యంలో వారి ఆశయాలకు అనుగుణంగా 2018 జూలై 1 అయిన నిర్ణిత గడువు లోపు ప్రభుత్వం పీఆర్సీని రూపొందించాలి. కమిటీని నియమించే వరకు నూతన సంవత్సరం జనవరి నుంచి బేసిక్‌పై 30 శాతం ఇంటిరీయం రిలీఫ్ అందించాలి. కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత నెలల తరబడి కాలం పడుతోంది. కాబట్టి ముందస్తుగానే కమిటీ ఏర్పాటు చేస్తే పదవీ విరణమ పొందేవారికి ప్రయోజనం చేకూరుతుంది.

2.65 లక్షల ఎకరాలు

- వ్యవసాయేతర భూముల గుర్తింపు
- భూరికార్డుల ప్రక్షాళనలో వెల్లడి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో అధికంగా 32,504 ఎకరాలు
- ఆమన్‌గల్లులో అత్యల్పంగా 621 ఎకరాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) రాష్ట్రంలోనే అధికంగా జిల్లాలో 2,65,623 ఎకరాల వ్యవసాయేతర భూములు జిల్లాలో ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం తాజాగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనలో ఈ విషయం వెల్లడైంది. రంగారెడ్డి తరువాత ఎక్కువగా మెదక్ జిల్లాలో 1.67లక్షలు, నాగర్‌కర్నూల్‌లో 1.12లక్షల ఎకరాల వ్యవసాయేతర భూములు ఉన్నాయి. ఇదిలా ఉంటే గ్రేటర్ హైదారాబాద్‌లో అంత ర్భాగంగా ఉన్న రంగారెడ్డిజిల్లాలో వ్యవసాయేతర భూములు అధికంగా ఉండడం ప్రభుత్వానికి కలిసి వచ్చే అంశమేనని చెప్పాలి. ఇప్పటి వరకు హైదరాబాద్ చుట్టూ పారిశ్రామికాభివృద్ధి శరవేగంగా పెరగడానికి ఈ అంశమే దోహదం చేసింది. వ్యవసాయేతర భూముల్లో చాల వరకు ఖాళీ భూములు కావడంతో అనేక పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఖాళీ భూముల్లో కూడా అధికశాతం ప్రభుత్వానికి చెందిన భూములు ఉండడంతో వీటిని పలు సందర్భాల్లో పరిశ్రమలకు సులువుగా కేటాయించారు. ఇప్పటికీ శివార్లలోని అనేక ప్రాంతాల్లో వ్యవసాయేతర ఖాళీ భూములు భారీగానే ఉన్నాయి. వీటిని భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉంది. జిల్లాలోని మొత్తం 612 గ్రామాల పరిధిలోని మొత్తం 12,88,417 ఎకరాల భూములకు సంబంధించి 10,51,806 సర్వేనంబర్లలోని భూరికార్డులను అధికారులు పరిశీలించారు. ఇందులో 79203 సర్వేనంబర్లకు సంబంధించిన 2,65,623 ఎకరాల వ్యవసాయేతర భూములు ఉన్నట్లు నిర్ధారించారు. మండలాల వారీగా చూస్తే అబ్దుల్లాపూర్‌మెట్‌లో అత్యధికంగా 32,504 ఎకరాల వ్యవసాయేతర భూములు ఉన్నాయి. అతి తక్కువగా ఆమన్‌గల్లు మండలంలో కేవలం 621 ఎకరాలు మాత్రమే వ్యవసాయేతర భూములు ఉండడం గమనార్హం. గండిపేట మండలంలో 24,994 ఎకరాలు, మహేశ్వరంలో 16,735, బాలాపూర్‌లో 15,389 ఎకరాలు, కడ్తాల్‌లో 14533 ఎకరాలు, శంషాబాద్‌లో 14,210 ఎకరాలు, ఫరూఖ్‌నగర్ మండలంలో 14,108 ఎకరాలు, ఇబ్రహీంపట్నంలో 13,454 ఎకరాలు, రాజేంద్రనగర్‌లో 13,178 ఎకరాలు, శేరిలింగంపల్లిలో 13132 ఎకరాలు, కందుకూరులో 12,056 ఎకరాల వ్యవసాయేతర భూములు ఉన్నాయి. యాచారంలో 10,102 ఎకరాలు, మంచాలలో 9.127 ఎకరాలు, శంకరపల్లిలో 7163 ఎకరాలు, నందిగామలో 5,696 ఎకరాలు, చేవెళ్లలో 4,870 ఎకరాలు, కొత్తూరులో 4,822 ఎకరాలు, తలకొండపల్లిలో 4,818 ఎకరాలు, కేశంపేటలో 4,791 ఎకరాలు, మాడ్గుల్‌లో 4160 ఎకరాలు, మొయినాబాద్‌లో 7,193 ఎకరాలు, సరూర్‌నగర్‌లో 4880 ఎకరాలు, హయత్‌నగర్‌లో 5690 ఎకరాలు, షాబాద్‌లో 3435 ఎకరాలు, చౌదరిగూడెంలో 2,442 ఎకరాలు, కొందుర్గులో 1486 ఎకరాల భూములు ఉన్నాయి.

హత్యకేసులో.. ముద్దాయి మృతి

షాద్‌నగర్‌రూరల్: కొడుకు వేధింపులు భరించకలేక చిన్న కొడుకుతో కలిసి పెద్ద కొడుకుపై పెట్రోలు పోసి చంపిన కేసులో ముద్దాయిగా ఉన్న తండ్రి మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు కథనం ప్రకారం గత ఏడాది నవంబర్ 8న పట్టణంలోని ప్యారడైజ్ కాలనీలో నివాసముండే రంగంపల్లి రామస్వామి(60) అనే వ్యక్తి పెద్ద కుమారుడు యాదగిరి వేధింపులు భరించలేక రాత్రి పూట అతడిపై కిరోసిన్ పోసి కాల్చి చంపిన విషయం విధితమే. కొడుకుకు నిప్పంటిస్తున్న సమయంలో రామస్వామి కూడా గాయపడ్డాడు. కాలిన గాయాలతో ఉన్న అతడు చికిత్స పొందుతూనే మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఆయన తెలిపారు.

మృత్యువాత పడుతున్న సబ్సిడీ గొర్రెలు



మృతిచెందిన గొర్రెతో రవీందర్

కొందుర్గు: గొల్ల, కురుమ, యాదవులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. మంగళవారం రాత్రి మండల పరిధిలోని శ్రీరంగాపూర్‌లో 4 గొర్రెలు మృతిచెందినట్లు లబ్ధిదారులు తెలిపారు. గ్రామంలోని కురుమ యాదవులకు 15 యూనిట్లకు సంబంధించి 315 గొర్రెలను సబ్సిడీపై అందజేయగా వీటిలో దాదాపు 50 గొర్రెలు మృతిచెందినట్లు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెల కాళ్లకు పుండ్లు అవుతున్నాయని, జొళ్లు కార్చుతూ చనిపోతున్నాయని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో గొర్రెలు మృతిచెందుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రవీందర్ యాదవ్, జంగయ్య యాదవ్, నర్సింలు యాదవ్, రాజు యాదవ్‌లకు చెందిన ఒక్కో గొర్రె మంగళవారం రాత్రి మృతిచెందినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా పశువైద్యాధికారులు స్పందించి సకాలంలో వైద్యం అందే ఏర్పాట్లు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

కందుకూరు: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందినట్లు కందుకూరు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన కల్యాణ్‌కర్ భరత్(19) డిసెంబర్ 31 సాయంత్రం స్కూటర్‌పై మండల కేంద్రానికి కేక్‌ను తీసుకెళ్లడానికి స్నేహితులతో కలిసి వస్తుండగా, నేదునూరు గేటు వద్ద ఎదురుగా బైక్ వచ్చి ఢీకొట్టడంతో భరత్‌కు తీవ్రగాయాలైనట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

మెయిన్ అంగన్‌వాడీలతో సమానంగా

రూ. 10,500 వేతనం ఇవ్వాలి

- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతి



వినతి పత్రం సమర్పిస్తున్న మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : మెయిన్ అంగన్‌వాడీలతో సమానంగా మినీ అంగన్‌వాడీలకు వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయేంద్రబోయికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. మినీ అంగన్‌వాడీ టీచర్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో మెయిన్ అంగన్‌వాడీలతో సమానంగా మినీ అంగన్‌వాడీలు పనిచేస్తున్నారని, వారందరికీ నెలకు రూ. 10,500 జీతం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. వినతి చేసిన వారిలో తెలంగాణ మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పరిబలి భారతి, సభ్యులు సల్వారి సుహాసిని, హైమావతి, తదితరులున్నారు.

ఫార్మా కంపెనీకి భూములిచ్చేది లేదు

- కుర్మిద్ద రైతుల పంచాయతీ తీర్మానం



జాయింట్‌కలెక్టర్‌తో సమావేశమైన రైతులు, కాంగ్రెస్ నేతలు

యాచారం: ఫార్మాకంపెనీ కోసం తమ పట్టాభూములు ఇవ్వబోమని మేడిపల్లి గ్రామానికి చెందిన రైతులు బుధవారం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్‌అబ్నార్‌కు తేల్చిచెప్పారు. వందమంది రైతులు రాష్ట్రకిసాన్ సెల్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, సర్పంచ్ పాశ్చబాషా, న్యాయవాదులు కొండల్‌రెడ్డి, పురుషోత్తమ్‌లతో కలిసి జేసీకి నోటీస్ అందించారు. మేడిపల్లిలో ఫార్మా కంపెనీ కోసం పట్టాభూములు తీసుకుంటామని రైతులకు ప్రభుత్వం నోటీసులు జారీచేసింది. దీంతో పట్టాభూములు ఇవ్వబోమని జేసీకి బుధవారం కాంగ్రెస్ నాయకులు, రైతులు లాయర్లతో నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ రైతుల సమ్మతి లేకుండా ఎట్టిపరిస్థితుల్లో పట్టాభూములు తీసుకోరాదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల అనుమతిలేకుండా భూములు ఎలాతీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తమపార్టీ ఆందోళనకు దిగుతుందని చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా ఈ ప్రాంతంలో జనం బతకలేరన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదని తేల్చిచెప్పారు.

కుర్మిద్ద పంచాయతీ తీర్మానం

ఫార్మాకంపెనీకోసం తమ గ్రామంలో పట్టాభూములు ఇవ్వబోమని కుర్మిద్ద గ్రామ రైతులు ఏకగ్రీవంగా పంచాయతీ తీర్మానం చేశారు. బుధవారం సర్పంచ్ ఎన్.విజయ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీర్మానించారు.

రోషన్‌దౌలా బస్తీ తరలింపునకు అదనపు నిధులివ్వండి

- రక్షణమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఎంపీ మల్లారెడ్డి వినతి



ఎల్‌బీనగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని రోషన్‌దౌలా బస్తీ (బాల్‌రెడ్డినగర్) తరలింపునకు కావాల్సిన అదనపు నిధులను విడుదల చేయాలని మల్కాజిగిరి ఎంపీ (లోక్‌సభ) చామకూర మల్లారెడ్డి కోరారు. బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో రక్షణమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసిన ఆయన ఈ మేరకు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోషన్‌దౌలాబస్తీ తరలింపు కోసం రూ. 67 కోట్లు కావాల్సి ఉన్నదన్నారు. నిధులను త్వరగా రాష్ట్రప్రభుత్వానికి బదిలీ చేస్తే దశాబ్దకాలంగా అపరిష్కృతంగా ఉన్న రోషన్‌దౌలా బస్తీ తరలింపు ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. మౌలికసదుపాయాలు లేక బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్తీప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే నిధులు విడుదలకు సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని ఆయన కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపీతో పాటు బస్తీ ప్రతినిధులు రవి, మహేందర్, డేవిడ్, పెంటయ్య, పాండు, బాబు, వేణు, దీపక్ తదితరులున్నారు.

వాటర్ ట్యాంకర్ బోల్తా.. డ్రైవర్‌కు తీవ్రగాయాలు

శంషాబాద్ రూరల్: వాటర్ ట్యాంకర్ బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్ర గాయలైన సంఘటన బుధవారం ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని ఎయిర్‌పోర్టు కాలనీలో నివాసం ఉండే రమేష్ వాటర్ నింపుకొని రాళ్లగూడ నుంచి శంషాబాద్ వైపు వస్తుండగా ఔటర్ రింగ్‌రోడ్డు బ్రిడ్జి వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో డ్రైవర్‌కు తీవ్ర గాయలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన డ్రైవర్‌ను హుటాహుటిన శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

'నేను సైతం'కు విశేష స్పందన

అనంతగిరి: డీఎస్పీ శిరీష ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా నేను సైతం అనే కార్యక్రమాన్ని బుధవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వ్యాపారులు సుమారు 50 సీసీ కెమెరాలు డొనేట్ చేశారు. ఈ సీసీ కెమెరాలను పట్టణంలోని పలు కూడలిల్లో ఏర్పాటు చేయనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

నీటి బకెట్లో పడి

చిన్నారి మృతి

శంషాబాద్‌రూరల్: ప్రమాదవశాత్తు నీటి బకెట్లో పడి 14 నెలల బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన కారుకొండ శ్రీకాంత్, లత దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు భాను(4), చిన్న కుమారుడు యశ్వంత్‌లు బుధవారం ఇంటి ముందు ఆడుకుంటున్నారు. బాతురూమ్ వద్ద ఉన్న బకెట్‌లో యశ్వంత్ పడి ఊపిరి ఆడక మృతి చెందాడు. సోదరుడు తల్లిదండ్రులకు చెప్పడంతో అప్పటికే యశ్వంత్ మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

'ఈ పాస్ ద్వారానే ఎరువులు'

మొయినాబాద్: ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులు విక్రయించాలని వ్యవసాయ శాఖ చేవెళ్ల ఏడీఏ దేవకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఫర్టిలైజర్ షాపుల డీలర్లకు ఈ పాస్ విధానంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పాస్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈపాస్ మిషన్ల ద్వారా కాకుండా మ్యాన్‌వల్‌గా ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాగమ్మ డీలర్లు ఉన్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- ప్రతి మహిళ ఆమెనును స్ఫూర్తిగా తీసుకోవాలి
- అన్ని మండాల్లో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

చేవెళ్ల: దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, అభ్యుదయ మూర్తి సామాజిక విప్లవ జ్యోతి సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం చేవెళ్లలోని మోడల్ స్కూల్, శంకర్‌పల్లి మండల కేంద్రం, కొండకల్ గ్రామంలో సావిత్రి బాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..చదువుల తల్లి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. స్త్రీల కోసం 1848లో మొట్టమొదట పాఠశాలను ఏర్పాటు చేసి అన్నివర్గాల మహిళలకు ఉచితంగా విద్యాబోధన చేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నార్నారు. స్త్రీల జీవితాల్లో వెలుగుల నింపిన ఆదర్శమూర్తి అని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జంగయ్య, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బుధవారం మండల పరిధిలోని తెలంగాణ ఎస్సీ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విద్యార్థుల సమక్షంలో కేక్‌కట్‌చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మొయినాబాద్‌సీఐ ఎస్ సునితా, పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ విజయ నిర్మల, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. అలాగే మండల బహుజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి రాజు, ఉపాధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్, నాయకులు సతీష్, లక్ష్మన్, వెంకటేష్‌గౌడ్, దర్శన్, రాజు, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్లలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు


శంకర్‌పల్లిలో..



గురుకుల పాఠశాలలో కేక్‌కట్ చేస్తున్న సీఐ సునీత

బొబ్బిలిగామలో ఘనంగా
అయ్యప్ప పడిపూజ


పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

షాబాద్: అయ్యప్ప శరణు ఘోషతో బుధవారం బొబ్బిలిగామ మార్మోగింది. బొబ్బిలిగామ గ్రామంలోని స్వాములంతా కలిసి ఈ మహాపడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పడిపూజ కార్యక్రమం శ్రీశ్రీ గోపాల్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగింది. పూజా కార్యక్రమంలో షాబాద్ సహకార సంఘం అధ్యక్షులు పట్నం అవినాష్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గూడురు నర్సింగ్‌రావు, ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మీ, గ్రామస్థులు తదితరులున్నారు.

మురుగు తొలగించాలని
ఎంపీడీవోకు వినతి


వినతి పత్రం ఇస్తున్న ఎంపీటీసీ

మొయినాబాద్: మండల కేంద్రంలో పెద్దమంగళారం గ్రామానికి వెళ్లే రోడ్డులో ఇళ్లలోంచి వస్తున్న మురుగు నీరు రోడ్డుపై చేరుతుందని మురుగు నీరు మేలంగా దుర్వాసన వెదజల్లుతోందని పెద్దమంగళారం ఎంపీటీసీ యాదయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. సంవత్సర కాలంగా ఇదే పరిస్థితి నెలకొన్నదని ఎవరికి చెప్పనా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

వీధి కుక్కల దాడిలో
18 గొర్రెపిల్లలు మృతి

చేవెళ్ల: వీధి కుక్కల దాడిలో 18 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దామరిగిద్ద గ్రామానికి చెందిన బ్యాగరి దుర్గయ్యకు చెందిన గొర్రె పిల్లలను అర్ధరాత్రి సమయంలో వీధికుక్కలు గొర్రెల మందలో పడి 18 చిన్న గొర్రె పిల్లలను కొరికి చంపాయి. మరునాడు ఉదయం చూసిన రైతు బోరుమంటు విలపించాడు.

నేడు 111 జీవో సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నెంటూరి రవిందర్‌రెడ్డి

షాబాద్: నేడు మొయినాబాద్‌లో నిర్వహిస్తున్న 111 జీవో సభకు అందరూ హాజరు కావాలని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెంటూరి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. 111 జీవోపై జరుగుతున్న సభకు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. ఈ సభ మొయినాబాద్ మండలంలోని అరుణ గార్డెన్‌లో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నేత కార్తీక్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి హాజరైతున్నట్లు తెలిపారు.

సమస్యలపై చర్చ

మొయినాబాద్: జీవో 111 పై గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలో అఖిల పక్షసమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త నర్సింహా రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్‌లో సమావేశం ఉంటుందని చెప్పారు, ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్ల మెంటు నియోజకవర్గం ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు చెప్పారు. 84 గ్రామాల పరిధిలోని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు హాజరు కావాలని కోరారు. జీవో 111 మూలంగా ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులతోపాటు తదితరలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.


రవీందర్‌రెడ్డి

గుండెపోటుతో దామర్లపల్లి ఎంపీటీసీ మృతి

షాబాద్: గుండెపోటుతో దామర్లపల్లి ఎంపీటీసీ తోలు బుచ్చమ్మ మృతి చెందారు. మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన తోలు బుచ్చమ్మ (66) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... దామర్లపల్లి ఎంపీటీసీ బుచ్చమ్మ ఉదయం ఇంటివద్ద పనులు చేసుకుంటుండగా ఆకస్మాత్తుగా పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ పట్నం అవినాష్‌రెడ్డిలు లింగారెడ్డిగూడకు చేరుకుని ఎంపీటీసీ బుచ్చమ్మకు నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, నాయకులు నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ పట్నం అవినాష్‌రెడ్డి

షాబాద్‌లో గాలికుంటు నివారణ టీకాలు


గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: రైతులకు గాలికుంటు నివారణ టీకాలను తప్పకుండా ఇప్పించాలని పశుసంవర్ధక శాఖ ఏడీ మధుసుధన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మరియాపూర్, అంతారం, దైవాలగూడ, వెంకమ్మగూడ, గోల్లూరిగూ, హైతాబాద్ తదితర గ్రామాల్లో పశువులను గాలికుంటు నివారణ టీకాలను ఇచ్చారు. వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ టీకాలను పశువులు కలిగిన ప్రతి రైతు తప్పకుండా వేయించాలన్నారు. కాబట్టి పశువులను రోగం బారిన పడకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో షాబాద్ పశువైద్యాధికారి డాక్టర్ కార్తీక్, రేగడిదోస్వాడ పశువైద్యధికారి జి శ్రీలత ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో ఉన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా చేవెళ్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. - చేవెళ్ల

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కడ్తాల్ : ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకొని విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేశారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మను ఎన్ఎస్‌యూఐ నాయకులు సన్మానించారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు వగ్గు మహేశ్, నాయకులు షబ్బోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిని జనం మరువరు

మాజీ హోం మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్

ఆమనగల్లులో ప్రజా సంఘాల ఘన నివాళి

కడ్తాల్ : దళిత బహుజన స్త్రీ ఉద్ధరణకు , మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితంచేసిన చదువుల తల్లి సావిత్రీబాయి పూలేను ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి , ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ అన్నారు. కడ్తాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రీ బాయిపూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై సావిత్రీబాయిపూలే చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జీవితాన్ని, పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పూలే ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు యాట నర్సింహ, ధావ ధనుజంయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బీక్యానాయక్, ఎంపిటిసిలు లక్ష్మయ్య, వెంకటేశ్, సర్పంచ్‌లు రాము, నరేందర్, నంద్యానాయక్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో ..

స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో...

ఆమనగల్లు : భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రీబాయిపూలే జయంతిని ఆమనగల్లులో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నవ చైతన్యకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆడపిల్లల చదువు కోసం, మహిళల హక్కుల పరిరక్షణ కోసం సావిత్రీభాయి చేసిన సేవలను ఈసందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వస్పుల రాములమ్మ, నాయకులు జంతుక బాల్‌రాజ్, జంతుక శంకర్, అల్లాజి, కొమ్ము మమేశ్, జంతుక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రమీలమ్మ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి మహేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శివశంకర్, ఇమ్మానియేల్, సుదర్శన్ , విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక కేఆర్‌డీఆర్ కళాశాలలోప్రాథమిక విధుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రాథమిక విధుల గురించి విద్యార్థులకు వివరించారు.

తలకొండపల్లిలో...

తలకొండపల్లి : సావిత్రీబాయి పూలే జయంతిని తలకొండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్ఈఓ సర్ధార్ నాయక్ పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, ఎమ్మార్పీఎస్ ,టీ-మాస్ , స్వేరోస్ సంఘాల నాయకులు డాక్టర్ ప్రసాద్, రాజేంద్ర, కృష్ణ, నర్సింహ్మాగౌడ్, బాలకిష్టయ్య, పెంటయ్య ,రాజు, నారాయణ, వాసు శ్రీను, సుధాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాలలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సబితాఇంద్రారెడ్డి, నాయకులు

ఇర్విన్ గ్రామంలో..

మాడ్గుల: మండలంలోని ఇర్విన్ గ్రామంలో చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి బీసీ సంఘం నాయకుడు బి.శంకర్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యోగేంద్రచారి, ప్రవీణ్, సలీమ్, దళపతి, శ్రీశైలం, జగన్, నరేశ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గిరిజనుల రిజర్వేషన్లపై మాటతప్పిన సీఎం

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు : గిరిజనుల రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పి మోసగించారని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసి ,మైనార్టీలు ఏకమైతే టీఆర్ఎస్ ప్రభుత్వ మనుగడకు ప్రమాదమని గ్రహించిన ముఖ్యమంత్రి వారి మధ్య చిచ్చుపెట్టి ప్రజా పోరాటాలను నీరు గారుస్తున్నారని మండిపడ్డారు. కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేవ్‌సింగ్, భాస్కర్‌నాయక్, జవహర్‌లాల్, కిషన్‌నాయక్, హీరానాయక్, రవీనాయక్, వస్యానాయక్, ప్రవీణ్, అమర్‌సింగ్, రమేశ్, చందర్, రాందాస్, చందు, బోని, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని తొలగించాలని నిరసన

మాడ్గుల : మండల కేంద్రంలో నివాస గృహాల మధ్య ఉన్న బాలాజీ వైన్ షాప్‌ను తొలగించాలని స్థానికులు నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికి అధికారులు స్పందించకపోవడంతో చుట్టుపక్కల నివాసస్థులు, కొందరు స్థానికులు బుధవారం మద్యం దుకాణాన్ని మూసివేయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. దుకాణం తెరువ వద్దని ప్రజలు దుకాణం ఎదుట బైటాయించి నిరసన తెలుపడంతో ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ సుధాకర్, ఎస్ఐ కళాధర్ దుకాణం వద్దకు చేరుకున్నారు. దుకాణాన్ని మూసివేయించడం సరికాదని తెలుపడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాసాల మధ్య ఉన్న దుకాణాన్ని తొలగించాలని గ్రామస్థులు కుమార్, రాజు, వెంకటయ్య, నర్సింహ్మా, జగన్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు.



దుకాణం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

మాజీ హోంమంత్రి సబితారెడ్డికి కాంగ్రెస్ నేతల ఘనస్వాగతం

కడ్తాల్ : రాష్ట్ర మాజీ హోంమంత్రి సబితారెడ్డికి కడ్తాలలో బుధవారం ఘన స్వాగతం లభించింది. వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మల్లు రవి, ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ తో కలిసి వచ్చిన ఆమెకు పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, దావ ధనుంజయ, ఎంపిటిసి సభ్యులు చేగూరి వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య బ్యాండ్ వాయిద్యాలతో ఎదురేగి స్వాగతం పలికారు. గాంధీజీ , అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వారు శివాలయం చేరుకొని అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, మల్లురవి, క్యామ మల్లేశ్‌ను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు, టీఆర్ఎస్ నేత రామావత్ లక్ష్మణ్‌నాయక్, పలువురు వివిధ పార్టీల నాయకులు సబితాఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు లక్ష్మినర్సింహరెడ్డి, కంబాలపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ఆమనగల్లు : మండల పరిధిలోని ఆకుతోటపల్లిలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కామినేని ఆసుపత్రి సహకారంతో శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

5న టీ-మాస్ ఫోరం సమావేశం

ఆమనగల్లు : ఆమనగల్లు మండల టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సదస్సు 5న పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు టీ-మాస్ మండల నాయకుడు పి.శివశంకర్ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. సదస్సుకు మండలంలోని తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శివశంకర్ కోరారు.

పూలే - అంబేద్కర్ రథయాత్ర ప్రారంభం

ఆమనగల్లు : పూలే - అంబేద్కర్ రథయాత్రకు బుధవారం ఆమనగల్లు పట్టణంలో పూలే, అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకొని దళితబహుజనులకు పూలే అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించి చైతన్యపరిచేందుకు హైదరాబాద్‌లో ప్రారంభమైన యాత్ర తుక్కుగూడ, కందుకూరు, కడ్తాల మీదుగా ఆమనగల్లు చేరుకుంది. పూలే అంబేద్కర్ జాతర రాష్ట్ర కమిటీ అద్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఐతం లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు వీరస్వామి ఆధ్వర్యంలో వచ్చిన రథయాత్రకు స్థానిక నాయకులు బ్యాండ్ వాయిద్యాలతో ఎదురేగి స్వాగతం పలికి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత ప్రజా సంఘాల నాయకుడు వస్పుల జంగయ్య బస్టాండ్ వద్ద జెండా ఊపి ర్యాలీని కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శంకర్, కో-ఆర్డినేటర్ వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్ ,ప్రజా సంఘాల నాయకులు కానుగుల దశరథం, రమేశ్, బద్ది వెంకటేశ్, రఘురాములు, కృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



రథయాత్రను ప్రారంభిస్తున్న వస్పుల జంగయ్య

బీజేవైఎం గ్రామ కమిటీ ఎన్నిక

తలకొండపల్లి : మండలంలోని చీపునుంతల బీజేవైఎమ్ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలకంఠ పాండు సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా నరేశ్, ఉపాధ్యక్షులుగా గిరి, సురేందర్, ప్రధాన కార్యదర్శులుగా రాఘవేందర్, గణేశ్, ప్రచార కార్యదర్శిగా నరేశ్, కోశాధికారిగా సురేశ్, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, శ్రీశైలం, రామకృష్ణ, సురేశ్, పవన్, రాజు, జంగయ్య, కృష్ణయ్య, సందీప్, నర్సింహ ఎన్నికయ్యారు.

పదోన్నతి పొందిన ఎస్ఐకి సన్మానం

ఆమనగల్లు : ఏసీబీ సీఐగా పదోన్నతి పొందిన ఆమనగల్లు ఎస్ఐ ఎల్లపురెడ్డి రామలింగారెడ్డికి బుధవారం యాదవ సంఘం ఆద్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో యాదవ సంఘం అధ్యక్షుడు బైకని శ్రీశైలం యాదవ్ , ప్రధాన కార్యదర్శి జెనిగల గిరియాదవ్ ఆధ్వర్యంలో రామలింగారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆమనగల్లు ఎస్ఐగా శాంతి భద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయన చేసిన కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య , కానిస్టేబుల్ మురళి, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



రామలింగారెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

మహమూద్‌అలీ భార్యకు ఎన్‌ఎఫ్‌బీఎస్ కింద సాయం : కలెక్టర్ హామీ

యాచారం : యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికిచెందిన షేక్‌మహమూద్‌అలీ కుటుంబాన్ని ఆదుకుంటామని రంగా రెడ్డి జిల్లాకలెక్టర్ రఘునందన్‌రావుహామీ ఇచ్చారు. బుధవారం రంగారెడ్డి జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కె.జంగయ్య మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి పత్రమందించారు. మృతుడి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ మృతుడి భార్యకు ఎన్‌ఎఫ్‌బీస్ పథకంకింద ఆర్థికసాయమందించనున్నట్లు హామీ ఇచ్చారు. రేషన్ అందేలా చర్యలుతీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ పుడుత నాగరాజు

మంచాల : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని జాపాల సర్పంచ్ పుడుత నాగరాజు ప్రజలకు సూచించారు. తాగు నీరు, ఐహెచ్‌హెచ్‌ఎల్, పారిశుధ్యం, పౌష్టికాహారం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకాలకు సంబంధించి జాపాలలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రతికుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. వీటి నిర్మాణాలకు ఐహెచ్‌హెచ్‌ఎల్ పథకం కింద ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. అనంతరం ఎంఈవో రఘుకుమార్ మాట్లాడుతూ ఇంటిపన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి రాజ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు జహీర్, వార్డుసభ్యులు శివారెడ్డి, శ్రీనివాస్, సీసీ సుజాత తదితరులుపాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకోసం అఖిలపక్షాన్ని ఢిల్లీ పంపాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏర్పుల మల్లేష్

మంచాల : ఎస్సీల ఎబీసీడీ వర్గీకరణ బిల్లు కోసం అఖిలపక్ష బృందాన్ని తక్షణమే ఢిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ మండల అధక్షుడు ఏర్పుల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ మంచాల మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో మల్లేష్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం ఇచ్చిన హామీకి ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి తహసీల్దారు సుచరితకు వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో ఎంఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు శివకృష్ణ, పి.రవి, లింగం, విజయ్‌కుమార్, ఆకారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారు సుచరితకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సావిత్రీబాయిపూలేకు నివాళి

చిత్రపటానికి పూలమాలలు

ఇబ్రహీంపట్నం: అట్టడుగు వర్గాలను చైతన్యం చేసిన సావిత్రీబాయి పూలేను ప్రజలు ఏనాడూ మరువరని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈ.సీ.శేఖర్‌గౌడ్ అన్నారు. పూలే 187వ జయంతి సందర్భంగా బుధవారం ఇబ్రహీంపట్నంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కాగా, టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఇక్కడ వసుంధర మహిళా జూనియర్ కళాశాలలో సావిత్రీబాయిపూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు జెర్కోనిరాజు, టీఆర్‌ఎస్వీ నాయకులు పి.రాజ్‌కుమార్, భగీరథ్ సాగర్, శేఖర్, మహేష్, నరేష్, చందు తదితరులున్నారు. టీ మాస్ ఆధ్వర్యంలో ఇక్కడ పాషా నరహరి స్మారక కేంద్రంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా టీ మాస్ మండల కన్వీనర్ సీ.హెచ్.బుగ్గరాములు మాట్లాడుతూ స్త్రీ విద్యావ్యాప్తికి ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. నాయకులు ప్రభాకర్, జంగయ్య, సంజీవరెడ్డి, సురేందర్ తదితరులున్నారు. బహుజన వాలంటరీ ఫోర్స్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గ్యారజగన్, బీవీఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఎన్.శివకుమార్, నాయకులు పి.రాములు, జి.బాబు, నగేష్ తదితరులున్నారు.

బజారు భిక్షపతికి సావిత్రీబాయి పూలే అవార్డు

ఆదిభట్ల : ప్రముఖసంఘ సేవకుడు బజారుభిక్షపతికి సావిత్రీబాయిపూలే స్మారకపురస్కారం బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండలో జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే సంక్షేమసంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణలచేతుల మీదుగా అందుకున్నారు. సామాజికసేవలో పాల్గొన్నందుకు గాను ఈ అవార్డు ఇస్తున్నట్లు వారు చెప్పారు. పేద బాలబాలికలకు భిక్షపతి ఎనలేని సేవలు చేయడం అభినందనీయమన్నారు.



వరంగల్‌లో అవార్డు అందుకుంటున్న భిక్షపతి

సావిత్రీబాయిపూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ఆశ్రిత మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్పన బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పి.స్టాలిన్, అధ్యక్షుడు ఉదయ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో...

యాచారం : సావిత్రీబాయిపూలే జన్మదినం సందర్భంగా యాచారం మండలంలోని పలు గ్రామాలలో ఎస్ఎఫ్ఐ ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. యాచారం మండల కేంద్రంలోని కస్తూరిబా హాస్టల్‌లో, కొత్తపల్లి తదితర గ్రామాలలో సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు జరిపారు.



సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

'జనవరి 3ను జాతీయమహిళా దినోత్సవంగా ప్రకటించాలి'

మంచాల : సావిత్రీబాయి పూలె జన్మదినమైన జనవరి 3ను జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకంటించాలని జాతీయమహిళా ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఎం.సంయుక్త ప్రభుత్వాన్ని కోరారు. తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి 187వ జయంతి పురస్కరించుకుని మంచాల మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో బుధవారం నిర్వహించిన సదస్సులో ఎం.సంయుక్తతో పాటు జెడ్పీటీసీ భూపతి గళ్ల మహిపాల్, వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈ.గాలయ్య, ఎంఈవో రఘుకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో తొలితరం మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్పవ్యక్తి సావిత్రీబాయి అంటూ కొనియాడారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ సరస్వతి, ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ కె.కల్పన, కోకన్వీనర్ విజయలక్ష్మి, ఎంపీటీసీ కిష్టమ్మ, సుగంధ, సుమలత, స్వాతి, రమాదేవి, సుధారాణి, మాధురి, శైలజ, లక్ష్మి, అమృత, గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి సర్కారు పెద్దపీట

మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంటు లేకుండా పోతుందని తప్పుడు ప్రచారం చేసిన వారికి నేటి విద్యుత్ వెలుగులతో నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్లుగా ఉందని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఇక్కడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మట్లాడారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో చెప్పిన మాటలు నేడు అక్షర సత్యాలుగా సాక్షాత్కరిస్తున్నాయని చెప్పారు. నేడు గృహావసరాలకుకూడా కోతలంటూ లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని ఇదంతా ప్రభుత్వ ఘనతేనని అన్నారు. ఏటా 25 వేల కోట్లు కేటాయించి చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ దండేట్‌కార్ రవి, డైరక్టర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

'పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకర జీవనం'

ఇబ్రహీంపట్నం: పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యమైన జీవితం గడుపుతారని ప్రజలే దీనికి మార్గదర్శకులు కావాలని ఇబ్రహీంపట్నం నగర పంచాయతీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎండీ జాఫరలీ, 16వ వార్డు కౌన్సిలర్ ఆకుల సురేష్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్-2018లో భాగంగా ఇక్కడ నగర పంచాయతీ పరిధి 16వ వార్డు ఇంద్రారెడ్డి నగర్‌లో బుధవారం వార్డు ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. చెత్తవేసే ప్రదేశాల్లో చెత్తను తొలగించి ముగ్గులు వేశారు. ఆరుబయట మల విసర్జన చేయవద్దని మరుగుదొడ్లను వాడాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇక్కడ కాలనీలో మురుగు దూరంగా పంపే అవకాశం లేనందున మురుగు నిలిచి ఈగలు, దోమలు ప్రబలుతున్నాయని బస్తీ వాసులు వాపోయారు. త్వరలోనే మురుగును దూరంగా పంపేందుకు చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ సురేష్ చెప్పారు. చెత్త బుట్టల్లోనే చెత్తను నిల్వచేసి నగర పంచాయతీ వాహనం వచ్చినప్పుడు దానిలోనే చెత్తను పారబోయాలని అన్నారు. తాగు నీటికోసం మరో పబ్లిక్ నల్లా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మెప్మా సభ్యురాలు కొర్ర సుజాత ఉన్నారు.

'ఉపాధి మేట్ల తొలగింపు జీవోను వెనక్కి తీసుకోండి'

ఇబ్రహీంపట్నం: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న మేట్ల తొలగింపు జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో అనిల్‌కుమార్‌కు వినతిపత్రమందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీ.హెచ్.జంగయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మేట్లుగా పనిచేస్తున్న వారిని తొలగిస్తూ ప్రభుత్వం జీవో నెం.1958ని విడుదల చేసిందని అన్నారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిపోయి తొలగించడమనేది భావ్యంగా లేదన్నారు. ప్రభుత్వం ఈ జీవోను వెనక్కి తీసుకోనట్లయితే ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి పి.జంగయ్య, ఎం.మహేందర్ తదితరులున్నారు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలని వినతి

ఇబ్రహీంపట్నం: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం తహసీల్దారు వెంకట్ రెడ్డికి వినతిపత్రమంజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్లజంగయ్య, ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ్రుప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకోసం మందకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమాన్ని అణచి వేసేందుకే ఆయనపై కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు. వీరి వెంట ఎంఎస్‌ఎఫ్ నాయకులు బండారి వినోద్, విజయ్ తదితరులున్నారు.



తహసీల్దారుకు వినతిపత్రమందజేస్తున్న ఎంఎస్‌ఎఫ్ నాయకులు

నత్తకు నడక నేర్పేలా...


పెద్దషాపూర్ వద్ద ప్రారంభ దశ లో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకు

» మిషన్ భగీరథ పనులు వేసవి నాటికి పూర్తయ్యేనా ? » ఔటర్ వెలుపల 51 గ్రామాల్లో 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల నిర్మాణం

» రూ. 19.7 కోట్లు మంజురు » ఇప్పటికి ఒక్క ట్యాంకు కూడా పూర్తికాని వైనం » మరో నాలుగు నెలలు ఆగాల్సిందేనన్న అధికారులు

శంషాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతా వాసులకు ఇంటింటికి నల్లా నీరు అందించాలనే సద్దుదేశంలో ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ పనులు ఈ ఏడాది వేసవి కాలం నాటికి పూర్తయ్యేనా ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. శంషాబాద్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు గాను 11 ఔటర్ ఇన్ విలేజ్ కింద హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజ్ బోర్డ్ అధికారులకు, ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల ఉన్న 51 గ్రామాలను ఇంట్రా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అప్పగించారు.శంషాబాద్ మండలంలోని ఔటర్ వెలుపల 51 గ్రామాల పరిధిలోని మొత్తం 30 ఓహెచ్ఆర్ఎస్(ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 19.7 కోట్లు మంజురు చేసింది. మూప్పై ఓహెచ్ఆర్ఎస్‌లో 27 ట్యాంకుల నిర్మాణానికి మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. ఇంక మూడు ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభించలేదు. మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యం కారణంగానే పనులు ఆలస్యం అవుతున్నాయనే ఆరోపణలోస్తున్నాయి.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సైతం మిషన్ భగీరథ పనులు 2017 డిసెంబర్ నాటికి పూర్తిచేస్తామని అనేక సందర్భాల్లో చెప్పారు. ఇప్పటివరకు కనీసం యాభై శాతం కూడా పూర్తికాలేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం 2018 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. మేన్ గ్రిడ్ పనులు ఇప్పటికి 80 శాతం పూర్తయిందని మరో రెండు నెలల్లో ట్యాంకులకు నీరు అందిస్తారని చెప్పారు. తర్వాత ఇంట్రా అధికారులు చూసుకుంటారని చెప్పారు. ఇంట్రా అధికారులు మాత్రం వేసవి కాలం వరకు అన్నిగ్రామాల్లో కనక్షన్ ఇస్తామని చెప్పారు. మరో 20 శాతం పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు ఎదురుస్తున్నారు. ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ వరకు నీళ్లు అందిస్తామని చెప్పారు. కొత్త ఏడాది ప్రారంభమైనా పనులు పూర్తి కాలేదు.

నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు

శంషాబాద్ మండలంలోని ఔటర్ వెలుపల ఉన్న గ్రామాల్లో శంకరపురం 30 వేల లీటర్లు ట్యాంకు, ఘన్సీమియాగూడలో 40వేల లీటర్ల, పాల్మాకులలో 1 లక్ష 20 వేల లీటర్లు, ఫిల్లోనిగూడలో 30 వేల లీటర్లు, జూకల్ 30 వేల లీటర్లు, ఎర్రకుంట తండాలో 20 వేల లీటర్లు, కవ్వగూడలో 1 లక్ష 20 వేల లీటర్లు, పెద్ద షాపూర్ 1 లక్ష 20 వేల లీటర్లు, అలీకోల్ తండా 10 వేల లీటర్లు, కిషన్‌గూడలో 20 వేల లీటర్లు, ఊట్‌పల్లిలో 40 వేల లీటర్లు, నర్కూడలో 2 లక్షల లీటర్లు, చౌదరిగూడలో 30 వేల లీటర్లు, కోత్వాల్‌గూడలో 1 లక్ష 50 వేల లీటర్లు, ఎయిర్‌పోర్టు కాలనీలో 90 వేల లీటర్లు, రాళ్లగూడలో 90 వేల లీటర్లు, మల్కారంలో 40 వేల లీటర్లు, నానాజీపూర్‌లో 40 వేల లీటర్లు, సుల్తాన్‌పల్లిలో 30 వేల లీటర్లు, కేబీదొడ్డిలో 30 వేల లీటర్లు రామాంజాపూర్‌తండాలో 50 వేల లీటర్లు, కవేలిగూడలో 30 వేల లీటర్లు, పెద్దగోల్కొండలో 60 వేల లీటర్లు సామర్థ్యం గల ఓహెచ్ఆర్ఎస్ వాటర్ ట్యాంకులను నిర్మాణంలో ఉన్నాయి.

నాలుగు మాసాల క్రితం పనులను ప్రారంభించిన 10 వేల లీటర్ల సామర్థ్యంగల ఓహెచ్ ఆర్ఎస్ ట్యాంకు పూర్తి కాలేదని ఇక 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు ఏప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు అందోళన చెందుతున్నారు. కనీసం ఈ ఏడాది వేసవి కాలం నాటికి సగం ట్యాంకుల పూర్తయినా కొంత ఉపశమనం ఉంటుందని మండల వాసులు అంటున్నారు.

పైపులైన్లు పూర్తయిన గ్రామాలు ఇవే...

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నాలుగు నెలల క్రితం నుంచి పైపులైన్లు ప్రారంభించగా మదనపల్లి తండా, ఇనాంషేరి, మేకల బండ తండా, ఇంద్రానగర్ దొడ్డి, కవేలిగూడ, రాయన్నగూడలో పూర్తయ్యాయి. ఇంక మిగిలిగన గ్రామాల్లో మరో 2 నెలల్లో పూర్తవుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు.

మార్చిలోపు పూర్తిచేస్తాం



శంషాబాద్ మండలంలో ఇప్పటి వరకు ఎనభై శాతం పనులు పూర్తి చేశాం. మిగిలిన పనులు మార్చిలోపు పూర్తిచేస్తాం, శ్రీశైలం నుంచి ఆమన్‌గల్లు, కరికల్‌పాడ్ నీటి శుద్ధి కర్మాగారానికి వాటర్ వచ్చింది. మరో నెలలో ముచ్చర్ల నీటి శుద్ధి కర్మాగారానికి వస్తుందనీ, తర్వాత శంషాబాద్ మండంలోని ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులకు నీటిని అందిస్తాం. అనంతరం గ్రామాల్లో అర్‌డబ్ల్యూఎస్ అధికారులు చూస్తారు. మేం మాత్రం మార్చిలోపు పూర్తి చేస్తాం.

- డిప్యూటీ ఇంజనీర్ విజయ్

మాట తప్పిన ప్రభుత్వం



రాష్ట్రప్రభుత్వం 2017 డిసెంబర్ వరకు ఇంటింటికి తాగునీరు అంది స్తామనిచెప్పి ఇప్పటివరకు పనులు పూర్తి చేయలేదు. ప్రభుత్వం మాట తప్పింది. రాళ్లగూడలో ఇప్పటివరకు పైపులైన్లు పూర్తికాలేదు. తాగునీటి కోసం జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2019 ఎన్నికలవరకు మిషన్‌భగీరథ పనులు కొనసాగుతాయి. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం కారణంగానే మిషన్ భగీరథ పనులు ఆలస్యం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పనులు పూర్తి చేసి వెంటనే ఇంటింటికి తాగునీరు అందించాలని కోరుతున్నాం.

- రాళ్లగూడ వాసి గోపాల్‌యాదవ్

వేసవి నాటికి పూర్తి చేయాలి



ఇంటింటికి నల్లా నీరు వేసవి కాలం నాటికి పూర్తి చేస్తే బాగుంటుంది. లేకుంటే ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటోంది. కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ పనులు జరుగుతున్నా ఇప్పటి వరకు గ్రామాల్లో పనులు పూర్తి కాలేదు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పనులు వేగవంతం చేయాలని కోరుతున్నాం.

-నీరటి మురళిముదిరాజ్

పనులు చివరి దశకు చేరుకున్నాయి

మిషన్ భగీరథ పనులు చివరదశకు చేరుకున్నాయి. 30 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల పనులు ప్రాంభమయ్యాయి. కొన్ని ట్యాంకుల నిర్మాణం చివరి దశకు చేరుకున్నాయి. మరి కొన్ని ట్యాంకులు యాభై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. జూన్ నాటికి ఇంట్రా పనులు పూర్తి చేస్తామన్నారు. కొన్ని అనివార్య కారణల వల్ల పనులు ఆలస్యమయ్యాయి. కొన్ని గా్రమాలల్లో పైపులైన్లు పూర్తవ్వ గా మరికొన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. ఏది ఏమైనా త్వరలోనే పనులు పూర్తి చేసి ఇంటింటికి తాగునీరు అందిస్తాం.

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ

ఈసారీ..

రాయితీ విత్తనాలు లేనట్టే ?
సబ్సిడీ విత్తనాలకు మంగళం
అదును దాటుతున్నా..
నిధులు విడుదల చేయని ప్రభుత్వం
విత్తనాల కోసం రైతన్నల ఎదురు చూపులు
అందుబాటులో లేని ఉద్యానవన శాఖ అధికారులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

రబీ సీజన్ దాటుతోంది. అయినా నేటి వరకు సబ్సిడీపై కూరగాయ విత్తనాల జాడేలేదు. ఉద్యానవన శాఖ అధికారులు సబ్సీడీపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. ప్రతీ ఏట సీజన్ దాటిపోయాక సబ్సిడీ విత్తనాలు అందుతున్నాయి. దీంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. రైతులు నకిలీబారిన పడుతున్నారు. కూరగాయ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు చెబుతున్న రాష్ట్ర సర్కార్ సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందించడంలో విఫలమవుతోంది.

కూరగాయ సబ్సిడీ విత్తనాలకు ఈసారి కూడా సర్కార్ మంగళం పాడింది. రబీసీజన్ ప్రారంభమై సుమారు మూడు నెలలు అవుతున్నా.. నేటివరకు సబ్సిడీపై కూరగాయ విత్తనాలు అందించలేదు. సబ్సిడీ విత్తనాల సరఫరాపై సంబంధిత శాఖ అధికారులకు స్పష్టత లేకపోవటంతో రైతులు ఆందోళన చెందుతోన్నారు. ఈసారి కూరగాయ విత్తనాలు సబ్సిడీపై అందజేస్తారా? లేదా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. కూరగాయ పంటలు సాగు చేసే రైతులకు ఇక మొండిచేయి మిగిలింది. వరుసగా మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి నెలకొంటుంది. విత్తనాలపై రాయితీని ప్రకటించడం లేదు. దీంతో కూరగాయ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతకు అండగా నిలుస్తామని ప్రచారం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద ఎరువులు, వ్యవసాయ పరికరాలు, యంత్రాలపై రాయితీలు ప్రకటిస్తూనే విత్తనాలపై రాయితీ కోత విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ప్రత్యేకంగా కూరగాయల సాగుచేసే రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈసారి అక్టోబర్ మాసంలో రబీకి సరిపడా వర్షం కురిసింది. దుక్కులు దున్నీ సర్వం సిద్ధం చేసుకున్న రైతులు సబ్సిడీ విత్తనాల కోసం ఎదురు చూశారు. సబ్సిడీ విత్తనాలు ఇస్తారో ఇవ్వరో తెలియక పోవడంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించారు. అదును దాటిపోతున్నా నేటికి రాయితీ విత్తనాలు అందివ్వలేదు.

అందుబాటులో లేని అధికారులు..

జిల్లాలో ఉద్యానశాఖ కార్యాలయాలు ఎప్పుడు చూసినా మూసే ఉంటున్నాయి. ఒకవేళ తెరిచినా అందులో ఎవరూ ఉండటం లేదు. ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. జిల్లాలో అత్యధికంగా చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, తదితర మండలాల్లో అత్యధికంగా కూరగాయల పంటలను పండిస్తున్నారు. కానీ.. కూరగాయ రైతులకు ప్రోత్సాహం కరువైంది. గత ఏడాది రబీ సీజన్‌లో ఆలస్యంగా రాయితీ విత్తనాలు అందించడంతో రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేసి నకిలీ బారిన పడి తీవ్రంగా నష్టపోయారు. గత ఏడాది 12,075 హెక్టార్ల విస్తీర్ణంలో కూరగాయ పంటలను సాగు చేశారు. అందులో క్యారెట్, పచ్చిమిర్చి, క్యాప్సికమ్, వంకాయలు, టమాట, బెండకాయ, క్యాలిఫ్లవర్, బీరకాయ, చిక్కుడు, గోకరకాయ పంటలను అత్యధికంగా పండించారు.

ఈసారి రబిలో 12 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అందులో టమాట 5 వేల హెక్టార్లు, క్యారెట్ 2 వేల హెక్టార్లు, బీట్‌రూట్ వేయి హెక్టార్లు, వంకాయ, బెండకాయ, చిక్కుడు 500 హెక్టార్ల చొప్పున సాగుచేశారు. అలాగే ఇతర కూర గాయ పంటలు 2500 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగింది.

సీజన్ దాటాక ఇస్తున్నారు..



ప్రతి ఏటా రాయితీపై కూరగాయ విత్తనాలు సీజన్ అయిపోయాక ఇస్తున్నారు. కూరగాయ విత్తనాలపై సబ్సిడీ ఉంటే కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. కానీ.. అప్పులు చేసి విత్తనాలు కొనే పరిస్థితి ఏర్పడింది.

- రైతు రాములు

సబ్సిడీ విత్తనాల జాడలేదు



రబీ సీజన్ ప్రారంభమై మూడు నెలలు అవుతున్నా నేటికీ సబ్సిడీపై కూరగాయ విత్తనాల జాడ కనిపిచటం లేదు. గత ఖరీఫ్‌లో రాయితీ విత్తనాల కోసం చూశాం. కానీ.. ఇవ్వలేదు. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొంది.

- రైతు యాదయ్య

సబ్సిడీ ఇచ్చినా ప్రయోజనం ఉండదు



కాలం ముగిశాక సబ్సిడీపై విత్తనాలు అందజేసినా ఎలాంటి ప్రయోజనం ఉండదు. గత ఏడాది కూడా ఆలస్యంగా సబ్సిడీపై విత్తనాలను అందజేశారు. ప్రైవేట్ డీలర్ల వద్ద కూరగాయ విత్తనాలను కొనుగోలు చేయాల్సి వచ్చింది.

- రైతు గోపాల్‌రెడ్డి

సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు ఇవ్వాలి



ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే సబ్సిడీపై కూరగాయ విత్తనాలను అందజేయాలి. కూరగాయ రైతులను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నా.. సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందటం లేదు. సకాలంలో విత్తనాలు అందిస్తే బాగుంటుంది.

- రైతు బుచ్చయ్య


జ్యోతిప్రజ్వలన చేస్తున్న స్వామిగౌడ్ తదితరులు

ఎన్టీఆర్ వల్లే తెలుగువాడికి గుర్తింపు

శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్

రవీంద్రభారతి : నందమూరి తారకరామారావు వల్లే తెలుగువారికి గుర్తింపు వచ్చిందని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. భారతీయ కళా సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. బుధవారం తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో సృజన సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జాతీయ నృత్యోత్సవం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్వామిగౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, టీటీడీపీ అధ్యక్షుడు రమణ హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం స్వామిగౌడ్ మాట్లాడుతూ కళాసంపదను కాపాడుకుని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్టీఆర్ దొతి కట్టి ఢిల్లీకి వెళ్లి నేనురా తెలుగువాడిని అనే నినాదాన్ని చాటారని తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుగు భాషను, కళలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సృజన సంస్థ జాతీయ నృత్యోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎల్.రమణ మాట్లాడుతూ కళలకు ఆదరణ పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజనాచౌదరి, ఆచార్య జొన్నలగడ్డ అనురాధ, డాక్టర్ మధు వారణాసి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూచిపూడి, పేరిణి, లాస్యం, యక్షగానం తదితర నృత్యాలను ప్రదర్శించారు.



గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కందుకూరు : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ కో-ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్ రాష్ట్ర గవర్నర్ నరసింహన్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉదయం నగరంలోని రాజ్‌భవన్‌కు వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినట్లు శివకుమార్ తెలిపారు. ఆయన వెంట తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజ్‌నారాయణ్, టిసీసీ కంటోన్మెంట్ అధ్యక్షుడు ఎన్ఎస్ కిరణ్‌కుమార్ ఎం.స్వామిలు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో నిరసన



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శంషాబాద్ రూరల్ : ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ అరెస్టును నిరసిస్తూ శంషాబాద్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లోల చెన్నకేశవ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ వద్ద నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నకేశవ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 23 ఏళ్ల నుంచి అలుపెరగని పోరాటం చేస్తున్న జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ శాంతియుతంగా కార్యాలయంలో ఉపవాస దీక్షలు చేస్తుండగా అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అంజయ్య, శంకర్‌రావు, రమేష్, రత్నం, యాదయ్య, మాదిలేటి మాదిగ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడం ఎవరి తరమూ కాదు'



ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెఎస్ఎఫ్ నాయకులు

మహేశ్వరం : ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా శాంతియుత పోరాటాలు చేస్తుంటే తెలంగాణ సర్కార్ మాత్రం ఉద్యమానికి సహకరించేది పోయి అక్రమ అరెస్టులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎమ్మెఎస్ఎఫ్ నాయకులు ఉపవాసదీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టక ముందు ఎస్సీ వర్గీకరణ కోసం సహకరిస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇప్పుడు మాట తప్పి శాంతియుత ఉద్యమం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెఎస్ఎఫ్ నాయకులు గట్టగళ్ల ప్రశాంత్‌మాదిగ, నర్సింహ్మా, శంకరయ్యలు పాల్గొన్నారు.

సావిత్రీబాయి దేశానికి ఆదర్శం



సావిత్రీబాయి వర్ధంతిని జరుపుకుంటున్న టీమాస్ నాయకులు



శంషాబాద్‌లో మాట్లాడుతున్న ఆనంద్



పూలే జయంతి జరుపుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కందుకూరు : సావిత్రీబాయి పూలే దేశానికి ఆదర్శమని టీమాస్ జిల్లా నాయకుడు డి.రాంచందర్ అన్నారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకుని టీమాస్ మండల కన్వీనర్ ఆర్.చందు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసిన సందర్భంగా మాట్లాడారు. ఆనాడు మహిళలు విద్యాభ్యాసానికి దూరంగా ఉన్న సమయంలో భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం నేర్చుకుని ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సర్పంచ్ జయేందర్, టీమాస్ నాయకులు ఎ.కుమార్, బి.శ్రీనివాస్, ఎగ్గిడి సత్తయ్య, ఎం.నర్సింహ, పి.సంజీవ, యాదగిరి, యాదయ్య, బి.ఆంజనేయులు, జి.జైపాల్, డి.జంగయ్య, సీహెచ్.నర్సింహ, వి.రాములు పాల్గొన్నారు.

కస్తూర్బా బధిరుల పాఠశాలలో...

మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు నేటికీ మరవరానివని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గూడూరు భాస్కర్ తెలిపారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బధిరుల పాఠశాలలో నిర్వహించిన వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తీగల భార్గవి, ఎస్ఎఫ్ఐ నాయకులు జి.ప్రశాంత్, ఎ.ప్రభాకర్, కె.మధు, టి.రవి, పి.తరుణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్‌లో...

శంషాబాద్ రూరల్ : మండల కేంద్రంలోని నారాయణ కళాశాలలో బుధవారం సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు శంషాబాద్ మండల ఎస్ఎఫ్ఐ కమిటీ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ సావిత్రీబాయి దేశానికి ఆదర్శ మహిళలని, గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, ఆఫ్రిన్, ఉదయ్ పాల్గొన్నారు.

రైతులపై ప్రభుత్వం చిన్నచూపు

జిల్లా జేఏసీ చైర్మన్ చల్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చల్మారెడ్డి

శంషాబాద్ రూరల్ : రైతులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ చల్మారెడ్డి ఆరోపించారు. రైతు అధ్యయన యాత్ర నాల్గో రోజు మండల పరిధిలోని శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రైతు ఆత్మహత్యలు రోజు రోజుకు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న ఇక్కడ ప్రభుత్వ మార్కెట్‌యార్డ్ లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రైవేట్ దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని మండిపడ్డారు. శంషాబాద్‌లో ప్రభుత్వ మార్కెట్‌యార్డ్ ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, జిల్లా జేఏసీ కో-ఆర్డినేటర్ కె.రవి, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యం, శ్యామ్, భీంరావ్, రైతు సంఘం నాయకులు ఆగిరెడ్డి, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

'బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కేసీఆర్'



అభినందనలు తెలుపుతున్న సమీర్

మహేశ్వరం : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందున్నారని, అందులో భాగంగానే జిల్లా వాసి ఉద్యమకారుడైన చిలకమర్రి నర్సింహను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ చైర్మన్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.ఎ. సమీర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన చిలకమర్రి నర్సింహను బుధవారం కలిసి శాలువాతో ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎం.ఠాకూర్ నాయక్, డి.అశోక్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

మాజీ హోంమంత్రి సబితారెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి

మహేశ్వరం : నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని మాజీ హోంమంత్రి పి.సబితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుక్కుగూడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కష్టపడే కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మాజీ సర్పంచ్ కె.నర్సింహారెడ్డి బి.యాదయ్య, పెంటమల్ల సురేష్ , పి.శ్రీను, సుధాకర్, ఎన్.శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్, మహేందర్‌లు పాల్గొన్నారు.

షీ టీమ్ అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ డెబెరా

శంషాబాద్ రూరల్ : మండల పరిధిలోని పాల్మాకుల మోడల్ స్కూల్‌లో బుధవారం శంషాబాద్ జోన్ షీ టీమ్ ఎస్ఐ డెబెరా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ మహిళల, విద్యార్థినిల సంరక్షణ కోసం షీ టీమ్‌లను ఏర్పాటుచేశారని దీనివల్ల మహిళలపై అత్యాచారాలు, హత్యలు తగ్గాయని పేర్కొన్నారు. ఎవరైనా విద్యార్థినీ, విద్యార్థులను ఈవ్‌టీజింగ్ చేస్తే షీ టీమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. స్కూల్, కళాశాలల్లో ర్యాగింగ్ జరిగితే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఉమెన్ పీసీలు పంకజ, నిర్మల, జ్యోతి, నవీన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికీ అందించాలి'



కందుకూరు : విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడానికి నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని లేమూరు సర్పంచ్ ఢిల్లీ గణేష్ తెలిపారు. బుధవారం జిల్లా ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందక విద్యారంగంలో రాణించలేకపోతున్నట్లు గ్రహించి ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో వండుతున్న అన్నం ప్రతి విద్యార్థికి చేరవేయడానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు.

మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామం పాడిరైతు సత్తయ్యకు చెందిన రెండు లేగదూడలను మంగళవారం రాత్రి కుక్కలు దాడిచేసి గాయపరిచాయి. అందులో ఒక లేగదూడ మృతిచెందగా మరొక లేగదూడ తీవ్రంగా గాయపడింది. గ్రామంలో గతంలో కూడా కుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతూ లేగదూడలను చంపాయని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఆదుకోవాలని పాడి రైతు సత్తయ్య కోరారు. - కేశంపేట



మహిళలు స్వయంఉపాధితో జీవించాలి

▸▸ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ టౌన్: మహిళలు స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. పట్టణంలో కొన్ని రోజులుగా వందలాది మహిళలకు షాద్‌నగర్ సొసైటీ ట్రైనింగ్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ (స్టెప్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పలు రకాల చేతివృత్తులు, కంప్యూటర్, హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా బుధవారం కౌషల్‌మేళా, జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాను ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రలు సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పురుషులకు ధీటుగా మహిళలు కూడా ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబ పోషణలో తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇలాంటి ఉపాధి పథకాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం నిర్వాహకులు రాంచందర్, వెంకటేష్, అశోక్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, నాయకులు కె. సూర్యప్రకాష్, నటరాజన్, జూపల్లి శంకర్, కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, స్థానికులు పలబట్ల పాండురంగం, సురెందర్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

▸▸ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

కొత్తూరు: టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు గుర్తింపు కార్డులను ప్రతాప్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక సంక్షేమాన్ని విస్మరించి చట్టాలను అమలుపరచడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరించిందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నూరుల్లాఖాన్, మండల ఉపాధ్యక్షుడు జాఫర్‌ఖాన్, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్, మైనార్టీ అధ్యక్షుడు లతీఫ్, నాయకులు సిద్ధు, సోమ్లానాయక్, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తితోనే ముక్తి..

షాద్‌నగర్ టౌన్: దైవ భక్తితోనే మనిషికి ముక్తి లభిస్తుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శివమారుతీ గీతాఅయ్యప్ప మందిరంలో అయ్యప్పలకు ఆయన స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి విశ్వం, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ఫాతిమాపూర్‌లో ఇంటింటికీ తెలుగుదేశం

కొత్తూరు: మండల పరిధిలోని ఫాతిమాపూర్ గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పర్యటించిన నాయకులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు జంగగళ్ల కృష్ణ, నాయకులు కమ్మరి యాదగిరి చారి, గురుకుంట గణేష్‌గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గ్రామస్థులు బాల్‌రెడ్డి, రాయపురెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

సావిత్రిబాయిపూలే ఆశయాలను కొనసాగిద్దాం

● ఘనంగా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి విగ్రహాల ఆవిష్కరణ







ఎమ్మార్సీ భవనం ఆవరణలో విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, షాద్‌నగర్ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, మొగిలిగిద్దలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

షాద్‌నగర్‌టౌన్: సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించడానికి ప్ర ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో శంకర్ రాథోడ్, బూర్గుల సర్పంచ్ సుమన పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మార్సీ భవనం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహదాత వెంకటరమణను సత్కరించారు. జయంతిని పట్టణంలోని గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో బుధవారం జరుపుకున్నారు. ఇందులో భాగంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి. లక్ష్మీనర్సింహ్మారెడ్డి నేతృత్వంలో సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంపీపీ బుజ్జి, ఎంపీడీవో రాజేశ్వరి, ప్రొఫెసర్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు జాన్సీ, సువర్ణ, ప్రేమలత, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, నాయకులు మన్నె నారాయణ, ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జూపల్లి శంకర్, జాంగారి నర్సింలు, సుధాకర్, శేఖర్, రాంచంద్రయ్య, మనోహర్‌రాజు, లైబ్రేరియన్ మునీశ్వర్‌రావు, బీసీ సంఘం నాయకులు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్‌లో..

షాద్‌నగర్ రూరల్: ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మన్న, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌదరిగూడలో..

చౌదరిగూడ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం మాజీ జడ్పీటీసీ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, బుచ్చయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: మొట్టమొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం కొందుర్గు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు, మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో, దళిత సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రేమ్‌సాగర్, మోహన్‌రావు, కుర్మారావు, సాయివాణి, రమాదేవి, డాక్టర్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె భేటీ పడావో- భేటీ బచావో నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ ఈటె గణేష్, నాయకులు దార సురేష్, కుమార్‌గౌడ్, పెంటయ్య, నర్సింహ్మ పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్టని ప్రభుత్వ యంత్రాంగం

▸▸ బీజేపీ డాక్టర్స్ సెల్ జిల్లా కన్వీనర్ విజయ్‌కుమార్



రోడ్డుపై పోసిన మట్టి దిబ్బలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్: పట్టణంలో వెలువడుతున్న దుమ్ముతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నా ప్రభుత్వ యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ టి.విజయ్‌కుమార్ విమర్శించారు. మిషన్ భగీరథ పనుల పేరుతో చేపట్టిన తవ్వకాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై పోసిన మట్టి, పైకి లేస్తున్న దుమ్మును పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మిషన్ భగీరథ పనుల పేరుతో తవ్వకాలు చేపట్టి బీటీ, సీసీ రోడ్లపై పోస్తున్న మట్టిని శుభ్రం చేయకపోవడంతో వాహనాల రాకపోకల వల్ల దుమ్ము లేస్తున్నదని గుర్తుచేశారు. రోడ్లపై లేస్తున్న దుమ్ము వాహనదారులకే కాకుండా కాలనీ వాసులను, ఆ పరిసరాలల్లో వ్యాపారులను తీవ్ర అనారోగ్యాలకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుమ్ము సమస్యలను మిషన్ భగీరథ అధికారులు గానీ, మున్సిపాలిటీ అధికారులు గానీ, ఆర్అండ్‌బీ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి దుమ్మును నియంత్రించే విధంగా చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేరి విష్ణువర్దన్‌రెడ్డి, వినోద్‌శర్మ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

'సీపీఎస్'ను రద్దు చేయాలి'

కొత్తూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తాపస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వనం పద్మ డిమాండ్ చేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో తాపస్ 2018 క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల చైల్డ్‌కేర్‌ను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జల్లా గౌరవాధ్యక్షుడు యాదగిరి చారి, నాయకులు శశిధర్, సత్యం, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్

గ్రామ కమిటీ ఎన్నిక

షాద్‌నగర్ రూరల్: ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామ వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామకమిటీ అధ్యక్షుడిగా మురళీ, కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా శంకరయ్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గొలుసుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'అయుత ధర్మదీక్ష'

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

షాద్‌నగర్‌టౌన్: టీఎస్‌సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో 7న గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మదీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఆర్డీవో కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి భద్రత లేని సీపీఎస్ రద్దుకోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు తాహెర్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో బుధవారం వికలాంగులకు ఫిజియోథెరపీ చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భగవంతు, సీసీ నర్సింహ్మా, సీఆర్పీ మంజుల, వసంత, ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయురాలు, స్పీచ్ థెరపిస్ట్ పాల్గొన్నారు. - కేశంపేట



వైభవంగా పడిపూజ

కడ్తాలకు తరలివచ్చిన అయ్యప్ప భక్తులు

పాల్గొన్న మాజీ హోం మంత్రి సబితారెడ్డి, సుధీర్‌రెడ్డి, మల్లు రవి

హారతి తీసుకుంటున్న భక్తులు





పడిపూజలో మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కడ్తాల్ : మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి, మహా పడిపూజ కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ హోం మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి కడ్తాల మండలంతో పాటు జిల్లా నలుమూలలు, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రముఖ గురుస్వామి కట్టన్ చంద్రమోహన్ నాయర్, శ్రీమాత చండీ ఉపాసకులు రేవల్లి రాజుశర్మల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిపూజ, ఇరుముడుల కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో కడ్తాల మండల కేంద్రం మార్మోగింది. భజన మండలి జంగిరెడ్డి గురుస్వామి అయ్యప్ప గీతాలాపనలు, భజనలు భక్తులను అమితంగా అలరించాయి. నిర్వాహకుడు లక్ష్మినర్సింహారెడ్డి అతిథులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమాజ శాంతి కోసం ప్రతి ఒక్కరు ధర్మాచరణతో ముందుకు సాగాలని సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. సాయంత్రం అయ్యప్ప మాలదారులు ఇరుముడితో శబరిమల బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు గూడూరు సుమతమ్మ, చిగురింత మల్లారెడ్డి, సర్పంచ్ వేణు గోపాల్, ఎంపీటీసీలు చేగూరి వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేనావత్ బీక్యానాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ దశరథ్‌నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, దావ ధనుంజయ్య, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజలో మాజీ ఎంపీ మల్లు రవి

ఆమెకే ఎందుకు?

- కు.ని శస్త్రచికిత్సల్లో ఆడవారికే కడుపు కోతలు
- వేసెక్టమీపై పురుషుల్లో కొరవడిన అవగాహన
- ఇప్పటి వరకు జరగని వేసెక్టమీ చికిత్సలు
- అవగాహన కల్పిస్తున్నా అపోహతో ముందుకురాని వైనం



పురిటి నొప్పులు అనుభవించిన మహిళలే కు.ని'కోత'కు గురి కావడంతో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. వైద్యరంగంలో అధునాతన చికిత్స అందుబాటులోకి వచ్చినా మగవారు కుటుంబ నియంత్రణకు విముఖత చూపడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో కు.ని శస్త్రచికిత్సల్లో ఆడవారి సంఖ్యలో మగవారు 1 శాతమైనా నమోదు కాకపోవడం వారిలోని అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. జిల్లా వైద్య సిబ్బంది వేసెక్టమీ చికిత్సల కోసం అవగాహన కల్పిస్తున్నా అపోహతో మగవారు ముందుకు రావడం లేదు.

కొడంగల్: దేశం పురోగతి సాధించకపోవడానికి జనాభానే కారణమని అన్ని సర్వేలు నిర్ధారించాయి. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు మహిళలకు శస్త్రచికిత్సలతో పాటు మగవారికి వేసెక్టమీ చికిత్సలు చేయించుకోవాలని అవగాహన కల్పిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. ఇందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జనాభా నియంత్రణపై దృష్టి సారించాయి. ఒక్కరు లేదా ఇద్దరు చాలంటూ దంపతులను కు.ని శస్త్రచికిత్సలు చేయించుకోవాలని విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ జిల్లాలో ఆడవారికే కడుపు కోత మిగులుతోంది. మగవారు వేసెక్టమీ శస్త్రచికిత్సలపై ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో గత ఏడాది మొత్తం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు 1000కిపైగా కాగా అందులో ట్యూబెక్టమీ ద్వారా మాత్రమే జరిగాయి. ప్రభుత్వం ఇటీవల అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలను ప్రవేశ పెట్టి సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇస్తుండటంతో ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు ఊహించిన విధంగా పెరిగాయి. కానీ వేసెక్టమీ చికిత్సల కోసం పురుషులు మొగ్గ చూపకపోవడం గమన్హారం. పురుషులు వేసెక్టమీ చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిసినా జిల్లాలో అత్యధికంగా ఆడవారికే కడుపు కోతలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గత ఏడాది కుని గణాంకాలు సైతం ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఆడవారి శస్త్రచికిత్సల్లో పురుషులు 1 శాతం కూడ నమోదు చేయకపోవడం గమన్హారం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలకు ప్రతి సంవత్సరం ట్యూబెక్టమీకి సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకొని బటన్ హోల్ విధానంలో శస్త్రచికిత్సలను నిర్వహిస్తున్నారు.

అపోహతో ముందుకు రాని మగవారు

మగవారు వేసెక్టమీ చేయించుకుంటే వారి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే అపోహ గ్రామీణుల్లో నెలకొంది. వారిలో పని చేసే సామర్థ్యం తగ్గుతుందనే అభిప్రాయం గ్రామీణ ప్రజల్లో ఉంది. నేటి ఆధునిక వైద్య విధానంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పురుషులు వేసెక్టమీ చేయించుకుంటే అదేరోజు ఇంటికి వెళ్లిపోవచ్చు. మరుసటి రోజు నుంచి యథావిధిగా వారి వ్యవహారాలు చక్క దిద్దుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. గతంలో వేసెక్టమీకి కుట్లు, కోతలుండేవి. ప్రస్తుతం కోత, కుట్లు లేకుండానే ఎస్‌వీ (నాన్ స్కాల్‌పెల్ వేసెక్టమీ) పద్దతిలో కుని నిర్వహిస్తున్నారు. ఆడవారికి ట్యూబెక్టమీ చేస్తే మొదటి వారం అధికంగా తర్వాత స్వల్పంగా విశ్రాంతి అవసరం ఉంటుంది. మగవారు వేసెక్టమీ చేయించుకోవడంతో జీవిత భాగస్వామికి ఇదో కానుకగా భావించొచ్చు.

జిల్లాలో వేసెక్టమీ శస్త్ర చికిత్సలను నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి ఏడాది వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ మగవారికి అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో మండలంలో వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీలు నిర్వహిస్తూ ఆడవారితో పోల్చుకుంటే మగవారే కుని శస్త్రచికిత్సలు చేయించుకోవడం శ్రేయస్కరమని అవగాహన కల్పిస్తున్నారు. కుని శస్త్రచికిత్సలతో శరీరం పట్టుతత్వం, శ్రమించడం, దాంపత్య జీవనానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కానీ అపోహతో మగవారు శస్త్ర చికిత్సలకు మొగ్గు చూపకపోవడంతో ఏడాది కాలాన్ని పరిశీలిస్తే ఒక్క శాతమైనా నమోదు కాలేదు.

- జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 20, ఉప కేంద్రాలు 154, సామాజిక ఆసుపత్రులు 2, జిల్లా ప్రాంతీయ ఆసుపత్రి 1, కుని శస్త్రచికిత్సలు 1000కిపైగా, వేసెక్టమీ నమోదు కాలేదు.

అవగాహన కల్పిస్తున్నాం



జిల్లాలో పురుషులు వేసెక్టమీ శస్త్రచికిత్సలకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నాం. ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలున్న అర్హులైన వారిని గుర్తించి వేసెక్టమీకి ప్రోత్సహిస్తున్నాం. మండలా ల వారీగా వైద్య సిబ్బంది ప్రచారం కల్పిస్తున్నారు. గ్రామాల్లో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా వేసెక్టమీపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నా ప్రయోజనం లేకపోతుంది. వేసెక్టమీ చేయించుకుంటే పని చేసేందుకు స్థోమత లేకపోవడం, దాంపత్య జీవనంలో ఇబ్బందులు అనే అపోహలతో మగవారు శస్త్రచికిత్సలకు ముందుకు రావడం లేదు. ఈ ఏడాది కాలన్ని పరిశీలిస్తే ఒక శాతమైనా నమోదు కాలేదు. ఇతరాత్ర జిల్లాలు వరంగల్, కరీంనగర్, ఖమ్మంలోమ పరిశీలిస్తే వందలాది మంది వేసెక్టమీ శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.

- దశరథ్‌నాయక్, డీఎంఅండ్‌హెచ్‌వో, వికారాబాద్

ఆవుపాలతో ఆరోగ్యం..!



బషీరాబాద్ : ఆరోగ్యంగా ఉన్న పశువు నుంచి వచ్చే పాలు మనిషికి అన్ని విధాలా ఆరోగ్యకరం. ఆవు ఈనిన ఐదవ రోజు నుంచి పొదుగు నుంచి పితికిన వాటిని ద్రావణి పాలు అంటారు. సంపూర్ణ ఆహారం, రెండు పూటల గ్లాసెడు పాలు తాగితే ఆనందంగా ఉంటారు. పాలు చాలా చౌక ఔషదం కూడా. ఆవు పాలలో వెన్నశాతం మొత్తం ఘన పదార్థమే. వెన్న శాతం తక్కువ కూడా. గేదే పాల కంటే ఆవుపాలు తేలిగ్గా జీర్ణమవుతాయి. ఆవుపాలు దాదాపు తల్లి పాలతో సమానం. ఆవు పాలు పోషక విలువలు కలిగి ఉండి పసిపిల్లలు, యువత, గర్భిణీలు, వయోదికులు పాల పదార్థలను తీసుకోవడం వల్ల శరీరాన్ని, మనస్సును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని పశు సంవర్ధకశాఖ బషీరాబాద్ వైద్యాధికారి అతిరాం తెలిపారు.

పాలలో ఉండే పదార్థాలు..

ఆవు పాలు ఏరోటిన్ అనే రంగు పదార్థం కలిగి ఉండటం వల్ల లేత పసుపు రంగులో ఉంటాయి. ఆవు పాలలో తక్కువ శాతం ఘన పదార్థాలు ఉండటం వల్ల పలుచగా ఉంటాయి. స్వచ్ఛమైన పాలలో సుమారు 83 నుంచి 89 శాతం వరకు నీరు ఉంటుంది. 11 నుంచి 17 శాతం వరకు ఘన పదార్థాలు ఉంటాయి. పాలలో ఉండే ముఖ్యమైన పదార్థాలు కొవ్వు, మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజ లవణ మిశ్రమం, వాతావరణ పరిస్థితులను బట్టి ఘన పదార్థాల శాతం ఎక్కువ, తక్కువగా ఉంటుంది. ఆవు పాలలో చిన్నసైజు గల వెన్న బుడగల శాతం ఎక్కువగా ఉండటం వల్ల తేలిగ్గా జీర్ణమవుతాయి. పాలలో కెసీన్, అల్బుమిన్, గ్లోబ్యుమిన్ మాంస కృత్తులు ఉంటాయి. 85 శాతం నుంచి 95 శాతం కెసీన్ ఉంటుంది. ఈ రకమైన ప్రోటీన్ పాలలో మాత్రమే ఉంటుంది. మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ప్రోటీన్‌లు ఎంతో అవసరం. శాఖాహారులు పాల నుంచి మంచి ప్రోటీన్‌లు పొందవచ్చు. ఈ పాలలో పిండి పదార్థాలు కలిగి ఉంటాయి.

పూడూర్‌లో నావికాదళ రాడార్ కేంద్రం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

దామగుండం అటవీ ప్రాంతంలో 2900 ఎకరాల్లో ఏర్పాటు

తొలిదశలో 1300 ఎకరాలకు ఆమోదం

రూ.1800 కోట్లతో భారీ ప్రాజెక్టు



రాడార్ కేంద్రంలోకి వెళ్లనున్న దామగుండం పుష్కరిణి



ఏర్పాటు చేసిన హద్దులు

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) : వికారాబాద్ జిల్లా ఓ ప్రతిష్టాత్మకమైన జాతీయ ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. దేశ నావికాదళ రక్షణ విభాగంలో అత్యంత కీలకమైన రాడార్ కేంద్రం జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నారు. పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో భారత నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దామగుండం చుట్టూ ఉన్న అటవీ శాఖ భూముల్లో 2900 ఎకరాల విస్తీర్ణంలో ఈ రాడార్ కేంద్రం ఏర్పాటు కాబోతోంది. ఈ కేంద్రం ఏర్పాటుకు రూ.1800 కోట్లు వెచ్చించనున్నారు. నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుతో వికారాబాద్ జిల్లాకు దేశ చిత్రపటంలో ఓ ప్రత్యేక గుర్తింపు రాబోతోంది. దేశ భద్రతకు సంబంధించిన రాడార్ కేంద్రం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గత ఎనిమిదేళ్లుగా అపరిష్కృతంగా మారిన సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. తెలంగాణ రాష్ట్రానికి తలమానికం కానున్న నావికాదళం రాడార్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియ 2011-12లో ప్రారంభం కాగా, 2015లో ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం తమిళనాడులో రాడార్ కేంద్రం ఉండగా, మరొక కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా దామగుండంలో ఏర్పాటు చేయనున్నారు.

విదేశీ క్షిపణులకు అందనంత దూరం..

చైనా, పాకిస్తాన్ దేశాల్లోని క్షిపణుల కక్ష్యకు అందనంత దూరంలో ఈ ప్రాంతం ఉండడం, అందులోనూ అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడ రాడార్‌కేంద్రం ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. దామగుండంలో రాడార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం రిజర్వు ఫారెస్ట్ ఆధీనంలో ఉన్న 2,900 ఎకరాల భూములను గుర్తించిన నావికాదళం అధికారులు ఆ భూములను తమకు అప్పగించాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

దామగుండం క్షేత్రం కనుమరుగు

నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుతో దామగుండంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం త్వరలో కనుమరుగు కాబోతోంది. దామగుండంలో రాడార్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో ఆ దేవాలయాన్ని పూడూరులో పునర్ నిర్మించాలని నిర్ణయించారు.

శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం



చుట్టూ పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ఈ దేవాలయ పుష్కరిణిలోని నీటిని తాకితే యమగండం తప్పుతుందనే విశ్వాసం భక్తుల్లో ఉంది. ఈ దేవాలయం నాలుగు శతాబ్దాల కింద ఏర్పాటైనట్లు స్థల పురాణం వివరిస్తోంది.

రామలింగేశ్వరునికి వేరేచోట గుడి నిర్మాణం

నావికాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు ప్రారంభంలో పూడూరు గ్రామ ప్రజలు అంగీకరించలేదు. రాడార్ కేంద్రం ఏర్పాటైతే దామగుండంలో వెలసిన పురాతన దేవాలయమైన శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునే అవకాశం కోల్పోతామని అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికులకు వివిధ రూపాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయనే విషయాన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గ్రామ ప్రజలకు నచ్చజెప్పినా వారు వినిపించుకోలేదు. దీంతో జాప్యం ఏర్పడింది. గత ఏడాది ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. రామలింగేశ్వరుడిని దర్శించుకునేందుకు ప్రజలకు అనుమతించాలని గ్రామస్థులు షరతు విధించారు. పండగలు, ప్రత్యేక ఉత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రత్యేక మార్గం ద్వారా అనుమతించాలని మొదట్లో అధికారులు భావించినా తరువాత ఆ ప్రతిపాదనను విరమించుకున్నారు. రక్షణ శాఖ పరిధిలోకి వచ్చే ఈ కేంద్రంలోకి ఇతరులు ప్రవేశించేందుకు అనుమతి ఉండదనే విషయం స్పష్టం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆలయాన్ని మరోచోట కొత్తగా నిర్మించేందుకు అయ్యే ఖర్చు భరిస్తామంటూ నావికాదళ అధికారులు ముందుకు వచ్చారు. దీంతో గత మే నెలలో నిర్వహించిన గ్రామసభలో పూడూరులో కొత్తగా దేవాలయం నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయించేందుకు అధికారులు అంగీకరించారు. అవసరమైన స్థలం ఎంపిక చేసుకోవాలని వారు గ్రామస్థులకు సూచించారు. అంతేకాకుండా పూడూరు గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. దీంతో ప్రాజెక్టు ఏర్పాటుకు అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

ప్రక్రియ ప్రారంభం

దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించిన నావికాదళ రాడార్ కేంద్రం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తదుపరి ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహాలు చేపడుతున్నారు. ఈ ప్రాంతం రాష్ట్ర రాజధాని నుంచి 60 కిలో మీటర్ల దూరం ఉండడంతో పాటు సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండడంతో నావికాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు అనువైనదిగా గుర్తించారు. 2900 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించినప్పటికీ తొలిదశలో 1300 ఎకరాల్లో పనులు ప్రారంభించేందుకు వీలుగా అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతులు ఇచ్చింది. దీంతో మార్గం సుగమమైంది. ఇది వరకే ప్రభుత్వం రూ.127 కోట్లు కేటాయించింది. గుర్తించిన భూములకు హద్దులు ఏర్పాటు చేశారు. వికారాబాద్ మండలంలోని గుడుపల్లి, పరిగి మండలంలోని నస్కల్, పూడూరు మండలంలోని గొంగుపల్లి, మన్నేగూడ, తిర్మలాపూర్, రాకంచర్ల తదితర గ్రామాల శివార్లలో హద్దులు కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ, అటవీ, నావికా దళ ఉన్నతాధికారులు దామగుండం అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు.

దామగుండంలో ఎందుకంటే..

వికారాబాద్ జిల్లా, పూడూరు మండలం, దామగుండం అటవీ ప్రాంతం సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో ఉండడంతో నావికాదళ రాడార్ కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఎత్తయిన ప్రదేశం కావడంతో రాడార్ ద్వారా సముద్ర మార్గాన్ని వీక్షించేందుకు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసే రాడార్ కేంద్రం ద్వారా సముద్ర గర్భంలోని జలంతర్గాముల కదలికలను పసిగడుతూ తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నారు. శత్రు దేశాలకు చెందిన జలంతర్గాములు, నౌకలు మన దేశతీర ప్రాంతంలో అడుగు పెట్టకుండా ఎప్పటికప్పుడు ఈ కేంద్రం ద్వారా పర్యవేక్షించనున్నారు. తీర ప్రాంత రక్షణకు సంబంధించిన సంకేతాలు ఇక్కడి నుంచే వెళతాయి. ఈ మేరకు పటిష్టవంతమైన వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. రాడార్ కేంద్రం ఏర్పాటుతో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే అవకాశం ఉంది.

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మదురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్నవీయోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాథి

25. **జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?**
ఎ) లిబియా బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి వర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయోటెక్నాలజీ/ బయోఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers


Describe Darwin's theory of evolution

10th Biology

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.

So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.

2. Variations form the basis of heredity.

3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.

2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.

3. Genetic drift provides diversity without any adaptation.

4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.

The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:


1. DNA studies.

2. Number of chromosome is same,

3. All have a common ancestor.

4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited in humans and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to off-spring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?

సామెత


శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు

చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
ఊయల

నేర్చుకుందాం! Anger = కోపం


పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..

బొమ్మ గీయండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
Cinemas AMEERPET 11.15,8.00,10.40
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
ASIAN CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN 10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 11.30,6.30
PVR 11.00,4.30,11.00
PVR బంజారాహిల్స్ 11.00,7.25
PVR 11.30,5.15,11.00
PVR 1000,1.15,4.30,7.45,11.00
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX 11.00,2.30,6.00,9.30
INOX 10.00,3.10,10.10,
Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis 10.30,1.20,7.30,10.45
TIVOLI - 11.00,4.45,7.40,10.20
Cine Planet 10.35,1.20,7.35,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
11.15,2.15,9.15
Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

రేపటి నుండి
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - ఆర్సీపురం
విష్ణు 70 ఎ/సి - వనస్థలిపురం
ప్రతాప్ 70 - లంగర్‌హౌజ్
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
సత్యం 70 ఎ/సి - అమీర్‌పేట
BR హైటెక్ 70 - మాదాపూర్

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE

శశివర్ధన్‌రెడ్డికి సత్కారం

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినిని అభినందించిన డీఈవో



శశివర్దన్‌రెడికి జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

వికారాబాద్ అర్బన్ : సైన్స్ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైన పులుసుమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శశివర్ధన్‌రెడ్డికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అతడిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. శశివర్ధన్‌రెడ్డి నవంబర్ 22న వరంగల్‌లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో జిల్లా నుంచి వెళ్లి వ్యర్థపదార్థాలను ఏ విధంగా ఉపయోగంలోకి తీసుకురావచ్చనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. శశివర్ధన్‌రెడ్డి ప్రదర్శన బాగుండడంతో అతడిని ఈ నెల 8వతేదీ నుంచి 10వరకు జరిగే సౌత్ ఇండియా స్థాయి పోటీలకు అధికారులు ఎంపిక చేశారు. దీంతో జిల్లా విద్యాధికారి విద్యార్థిని అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్, పులుసుమామిడి పాఠశాల ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు.









సావిత్రీబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి

టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్ : నవసమాజ నిర్మాణ స్థాపకులైన సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని పురస్కరించుకుని షాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె విగ్రహాన్ని ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ అవినాష్‌రెడ్డి, టఫ్ రాష్ట్ర కార్యదర్శి భీంభరత్, టఫ్ జిల్లా కార్యదర్శి నారాయణదాసు, ప్రొఫెసర్ ఖాసీం, ఎంపీడీవో పద్మావతి, దళిత నాయకుడు ప్రభాకర్, షాబాద్ సర్పంచ్ వెంకట్‌యాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన దంపతులు సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే అన్నారు. సావిత్రిబాయిపూలే 1831 జనవరి 3న మహారాష్ట్రల్లోని మాలి అనే అంటూరాని కులంలో పుట్టారని చెప్పారు. 50కిపైగా పాఠశాలలు నిర్మించి, వేలాది మంది పేదలకు, అణగారిన కులాల వారికి చదువు అందించారని తెలిపారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్ని ప్లేగు వ్యాధి సోకిన వారికి సేవ చేస్తూ అదే వ్యాధి బారినపడి 1897 మార్చి 10వ తేదీన కన్నుమూసిందన్నారు. 66 సంవత్సరాల్లో ఆమె చేసిన కృషి దేశంలో ముఖ్యంగా అణగారిన కులాల స్త్రీలు విద్యను అభ్యసించడం ప్రాథమికహక్కు భావనకు పునాది వేసిందని వివరించారు. అందుకే ఆమె సావిత్రిబాయి పూలే జయంతిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. స్త్రీలంటే ఆమె దృష్టిలో బోగవస్తువులు, విలాసవస్తువులు కారని తెలిపారు. మగవారితో సమానంగా సకల రంగాల్లో సమాన హక్కులుగల మనిషిగా స్త్రీలను గుర్తించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గోపాల్, ఎస్ఐ రవికుమార్, మండల కోఆప్షన్ అయూబ్, పీఆర్‌టీయూ నాయకులు బందయ్య, పల్లె ఆనంద్‌కుమార్ యాదవ్, లక్ష్మణ్, నాయకులు వెంకటయ్య, నర్సింగ్‌రావు, విశ్వం, రవికుమార్, మహేష్, ఆంజనేయులు, నర్సింహులు, బాబు, క్రిష్ణ, ప్రభాకర్, వికాస్, శ్రీను, జంగయ్య, నరేందర్ పాల్గొన్నారు.


సావిత్రీబాయిపూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విమలక్క, ఎమ్మెల్యే యాదయ్య, తదితరులు

గుండెపోటుతో జిల్లా సహకార శాఖ అధికారి

జయప్రకాష్ మృతి


జయప్రకాష్(ఫైల్), మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

బషీరాబాద్ : వికారాబాద్ జిల్లా సహకార శాఖలో సీనియన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జయప్రకాష్(50) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. బషీరాబాద్‌లో పొలం వద్ద ఉండగానే జయప్రకాష్‌కు గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ హఠాన్మరణం తెలుసుకున్న సహ ఉద్యోగులు, వివిధ మండలాలకు చెందిన వ్యవసాయ సహకార సంఘాల సీఈవో, సీనియర్ ఉద్యోగులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో బషీరాబాద్‌కు చేరుకుని సంతాపం తెలిపారు.

మంత్రి పరామర్శ..

గుండెపోటుతో మృతి చెందిన జిల్లా సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ కుటుంబాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి పరామర్శించారు. బషీరాబాద్‌లోని ఇంటికి వచ్చిన ఆయన మృతుడి కుటుంబీకులతో చర్చించి సంతాపం తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు అజయ్, సిద్రాల శ్రీనివాస్ తదితరులున్నారు.

తప్పిపోయిన బాలుడు


బాలుడితో రైల్వే కానిస్టేబుల్, చైల్డ్‌లైన్ సిబ్బంది

తాండూరు రూరల్ : హైదరాబాద్ నుంచి ముంబాయి వెళుతున్న ఎల్‌టీటీ రైలు డోర్ మధ్య కూర్చుని ఓ బాలుడు ఏడుస్తుండగా రైల్వే పోలీసులకు అనుమానం వచ్చి ఆరా తీశారు. బాలుడు తప్పిపోయి ఉండొచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. బాలుడిని వివరాలు అడుగగా కర్ణాటక రాష్ట్రం హాస్‌పేట్ గ్రామం, తండ్రి పేరు మల్లికార్జున, తల్లి సునీత అని వివరించాడు. హాస్‌పేట్‌లోని ఐటీఐ కాలనీలో ఉంటామని బాలుడు రైల్వే పోలీసులకు తెలిపాడు. దీంతో రైల్వే కానిస్టేబుల్ సాయప్ప ఈ విషయాన్ని 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం అందించాడు. వెంటనే 1098 చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి తాండూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుని బాలుడిని శిశుగృహకు తరలించారు. బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించే ప్రయత్నం చేశారు.

చెప్పులు కుట్టేవారికి.. డప్పులు కొట్టే వారికి

రూ.2వేల పింఛన్ ఇవ్వాలి

జేసీ సుందర్ అబ్నార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)


జేసీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాష్ట్రంలో చెప్పులు కుట్టేవారికి, డప్పులు కొట్టేవారికి నెలకు రూ. 2 వేల పింఛన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జేసీ సుందర్ అబ్నార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభు త్వం అన్ని కులాలవారికి కావాల్సిన పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు. దళితుల్లో మాదిగలు చెప్పులు కుడుతూ, డప్పులు కొడుతూ జీవిస్తున్న వారు చాలా మంది ఉన్నారనీ, వారందరికి నెలకు రూ. 2 వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని 31 జిల్లాలో 1500 కిలో మీటర్ల పాదయాత్ర చేయడం జరిగిందనీ, అయినా ప్రభుత్వం స్పందించ లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిన్నగల్ల యాదగిరి మాదిగ, నాయకులు నర్సింహ, లక్ష్మయ్య, శంకరయ్య, రుక్కమ్మ, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం



కడ్తాలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సబితాఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి

- ప్రజాస్వామ్యం ముసుగులో కేసీఆర్ నియంత పాలన
- టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు భ్రమలు తొలిగాయి..
- ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ పాలన సాగిస్తున్నారు
- మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి

కడ్తాల్: హామీల అమలు, పాలనాపరంగా విఫలమై ప్రజావిశ్వాసం కోల్పోయిన టీఆర్‌ఎస్ సర్కార్‌కు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సైనికుల్లా ముందుకు సాగాలని మాజీ హోంమంత్రి, పీసీసీ ఉపాధ్యక్షురాలు పి.సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంత పాలన సాగిస్తున్న కేసీఆర్ గద్దె దిగడం ఖాయమన్నారు. 2019 ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కడ్తాల మండల కేంద్రంలో బుధవారం ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్‌లతో కలిసి సబితాఇంద్రారెడ్డి పర్యటించారు. అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారి పక్కన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సబితాఇంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్‌ఎస్ ప్రభుత్వాలపై ప్రజలకు భ్రమలు తొలిగాయని ఆయా ప్రభుత్వాలు ఇక ఎంతోకాలం మనలేవన్నారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ అప్రజాస్వామిక విధానాలతో కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాల ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ, ప్రజా ఉద్యమాలను కాలరాస్తూ కేసీఆర్ ప్రభుత్వం రాచరిక పాలన కొనసాగిస్తుందని సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభిస్తున్న ప్రాజెక్టులన్నీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసి ప్రారంభించడానికి వచ్చినవేనని ఆమె గుర్తుచేశారు. రాష్ట్రంలో విద్యుత్ వెలుగుల పుణ్యం, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కూడ కాంగ్రెస్ పుణ్యమేనన్నారు. సీఎం కేసీఆర్‌ది ప్రచార ఆర్భాటమే తప్ప మూడున్నరేళ్లలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్‌కు దేశంలో పూర్వవైభవం మొదలైందని సబితాఇంద్రారెడ్డి తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ జెండా.. పేదలకు అండ

ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ జెండా పేదలకు అండా అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు మేలు జరిగి గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. స్వరాష్ట్ర కలను సోనియాగాంధీ సాకారం చేస్తే.. ఫలాలను కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తుందని మండిపడ్డారు. దొరల గడీలో తెలంగాణ ఆత్మగౌరవం బందీ అయ్యిందని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. 2019లో కాంగ్రెస్‌దే అధికారమన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను, ప్రజా వ్యతిరేక విధనాలను కాంగ్రెస్ శ్రేణులు ఎండగట్టి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా, దావ ధనుంజయ, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయితీ వైస్‌చైర్మన్ నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్, గురిగళ్ల లక్ష్మయ్య, నాయకులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ఖలీల్, కృష్ణానాయక్, సురేశ్‌నాయక్, మూడ అశోక్, కంబాల రామకృష్ణ, మహేశ్, హీరాసింగ్, యాదయ్య, మల్లేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, కండె సాయి, మోత్యనాయక్, జవహార్‌నాయక్, వెంకటరమణ, సర్పంచ్‌లు నరేందర్, నంద్యానాయక్, రాము, కల్లు రమణారెడ్డి, మండ్లీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

'పోటీలతోనే ప్రతిభావంతులు బయటకొస్తారు'

వికారాబాద్ అర్బన్: పోటీలతోనే ప్రతిభావంతులు బయటకొస్తారని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జిల్లా స్థాయిలో యువజనోత్సవాల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొంది ఈ ప్రాంతం వారు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు. జిల్లా శిశు సంక్షేమాధికారి జ్యోత్స్న మాట్లాడుతూ. యువజన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఓడిపోయిన వారు బాధ పడకుండా ముందుకు వెళ్లాలన్నారు. గెలుపోటములు సహజమని వాటి గురించి ఆలోచిం చకుండా ముందుకు వెళుతే విజయం ఎప్పటికైనా ధరి చేరుతుందన్నారు. గెలిచిన వారు ఆ గెలుపుతో సరిపెట్టుకోకుండా ఇంకా ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో సైతం మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. అనంతరం కళాకారులకు హర్మానియం, తబల, ఫ్లూటో, భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యం(గ్రూపు) జానపద సంగీతం (గూపు), ఏకాంకిక నాటిక (గ్రూపు) వృకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి సుమారు 200 మంది కళాకారులు హాజరై ప్రదర్శణ ఇచ్చారు. ఇందులో హార్మోనియం మొదటి బహుమతి జి.శివకుమార్, ద్వితీయ బహుమతి యాదగిరి, తృతీయ బహుమతి తిరుమలేష్‌లు గెలుచుకున్నారు. తబల విభాగం మొదటి బహుమతి మహేష్ కుమార్, ద్వితీయ బహుమతి డి.శివకుమార్, తృతీయ బహుమతి దేవయ్యలు సాధించగా, ఫ్లూట్ విభాగంలో మొదటి బహుమతి బి.యాదగిరి, ద్వితీయ బహుమతి అనిల్ కుమార్‌లు గెలుపొందారు. భారతనాట్యంలో మొదటి బహుమతి టి. భవానీ, ద్వితీయ బహుమతి కె. నేహా, కూచిపూడిలో మొదటి బహుమతి కె. పూజశ్రీ, ద్వితీయ బహుమతి బి. శ్రావణి, జానపద నృత్యం(గ్రూపు)లో మొదటి బహుమతి నిఖిత గ్రూప్, ద్వితీయ బహుమతి రమేష్‌గ్రూప్, తృతీయ గ్రూపు ఆశ్రమ స్కూల్ గ్రూప్, జానపద సంగీతంలో మొదటి బహుమతి ఎండీ సలావుద్దీన్ గ్రూప్, ద్వితీయ బహుమతి జనార్ధన్‌గ్రూపు, తృతీయ బహుమతి అనిల్ గ్రూపు, ఏకాంకిక నాటిక లో దేవయ్య గ్రూపు మొదటి బహుమతి సాధించింది. వృక్తుత్వలో మొదటి బహుమతి జయశ్రీ, ద్వితీయ బహుమతి యం. అపర్ణలు గెలుచుకున్నారు. ఇందులో మొదటి స్థానం సాధించిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా శిశు సంక్షేమాధికారి జ్యోత్స్న చేతుల మీదుగా బహుమతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ ముత్తహార్ షరీప్, జిల్లా క్రీడల, యువజన శాఖ అధికారి హన్మంత్‌రావు, ఎంపీడీవో సత్తయ్య, న్యాయ నిర్ణేతలు జ్యోతిముఖి, రాధికలు, ఆయా పాఠశాలల విద్యార్థులు, కళాకారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు



తాండూరు మున్సిపాలిటీలో పొదుపు సంఘం మహిళలు

బల్దియాకు చేరుకున్న మహిళా సంఘాలు

- 'నిబంధనలకు తూట్లు' కథనంపై ఆధార్ కార్డుల పరిశీలన

తాండూరు: మున్సిపాలిటీలో స్థానికేతర మహిళలకు రుణాల డబ్బులు చెల్లిస్తున్నారని, అర్హులైన మహిళలై స్థానికులకు రుణాలు అందడం లేదని గతనెల 21న ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో 'నిబంధనలకు తూట్లు' అనే శీర్షికతో మెప్మా సిబ్బంది స్పందించారు. ఆంధ్ర బ్యాంకు నుంచి రుణాలు పొందిన సంఘాల సభ్యులు కొత్తగా రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, బ్యాంకు అధికారులు ప్రతి పొదుపు సంఘంలోని సభ్యుల ఆధార్ కార్డులను పరిశీలించారు. సభ్యుల వివరాలు తనిఖీ చేసేందుకు బ్యాంకు అధికారుల వస్తున్నందున సంఘం సభ్యులు మున్సిపాలిటీకి రావాలని ఐకేపీ సిబ్బంది చెప్పడంతో ఒక్కసారిగా మహిళలు బల్దియాకు వచ్చారు. ఆధార్ కార్డు, నాన్ లోకల్ ఉన్న వారికి కూడా గతంలో రుణాలు చెల్లించడంతో కొంత మంది అట్టి రుణాలను ఎగ్గొట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న సంఘం సభ్యులకు, ఐకేపీ సిబ్బందికి ఇబ్బందిగా మారింది. కొంతమంది కౌన్సిలర్లు తమకు అనుకూలంగా ఉన్న వారు నాన్‌లోకల్ అయినప్పటికీ రుణాలు ఇవ్వాలని ఐకేపీ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు. మొత్తం తాండూరు మున్సిపాలిటీలో 952 గ్రూప్‌లు ఉండగా, అందులో సుమారు 200 మంది అనర్హులు రుణాలు పొందినట్లు సమాచారం. మున్సిపాలిటీలోని సభ్యుల వెరిఫికేషన్ జరగాలని చైర్‌పర్సన్ సునితాసంపత్ బ్యాంకు మేనేజర్‌ను కోరడంతో బుధవారం ఆంధ్రాబ్యాంకు మేనేజర్, సిబ్బంది 25 గ్రూపులకు వెరిఫికేషన్ చేశారు. ఆధార్‌కార్డులను, సంఘం పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలనలో ఆలస్యం కావడంతో మహిళలు మున్సిపాలిటీ వద్ద మెట్లపై గంటల తరబడి నిరీక్షించారు.

381 ఎకరాల కొనుగోలే లక్ష్యం

- ఇప్పటికే 69.32 ఎకరాలు కొనుగోలు చేశాం
- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్

బషీరాబాద్: ఈ ఏడాదికి గాను జిల్లాలో 381 ఎకరాల భూమి కొనుగోలు చేసి 127 మంది ఎస్సీలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వికారాబాద్ జిల్లా ఈడీ (ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్) బాబు మోజస్ పేర్కొన్నారు. బుధవారం బషీరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. భూమి కొనుగోలుకు నియోజకవర్గం, మండలాల వారీగా వ్యవసాయ భూములను స్వయంగా వెళ్లి పరిశీలిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో 69.32 ఎకరాలు భూ కొనుగోలు చేశామన్నారు. పూర్తిగా భూమి లేని ఎస్సీ కుటుంబాలకు మూడెకరాలు, ఎకరా, అర ఎకరం, ఉంటే 2 ఎకరాలు భూమి కొనుగోలు చేస్తామన్నారు. భూముల విలువను బట్టి రూ.2 లక్షల నుంచి రూ.7 లక్షలు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తామని తెలిపారు. బషీరాబాద్ మండలంలో మంతన్‌గౌడ్, ఎక్మాయి గ్రామాల పరిధిలో 15 ఎకరాల భూమిని కొనుగోలు చేసి లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేశామన్నారు. భూముల విక్రయదారులు 5 ఎకరాలకు మించి ఉండి అమ్మకానికి సిద్ధంగా ఉంటే 970152666, 9866316867 ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఇకనైనా కనికరించండి!

రంగారెడ్డి అర్బన్: టీఆర్‌టీ దరఖాస్తుల గడువు మరో 4 రోజులే ఉండటంతో హిందీ పండిట్ అభ్యర్థుల్లో(హెచ్‌పీటీ) ఆందోళన అధికమైంది. డిసెంబర్ 30 వరకు ఉన్న టీఆర్‌టీ దరఖాస్తుల గడువును టీఎస్‌పీఎస్సీ జనవరి 7 వరకు పొడిగించింది. దీనివల్ల హెచ్‌పీటీలకు ప్రయోజనం లేకుండా పోతోంది. హిందీ డిగ్రీలు చెల్లవంటూ టీఎస్‌పీఎస్సీ ఆకస్మికంగా తీసుకొచ్చిన జీవో-25 వారికి శాపంగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో.. చివరి అస్త్రంగా ఉద్యమబాట పట్టనున్నారు. వేలాది అభ్యర్థులు గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించనున్నారు. టీఆర్టీ దరఖాస్తులకు ఇంకా 4 రోజుల వ్యవధి ఉండటంతో.. ఇకనైనా తమ గోడు పట్టించుకోవాలని, అవకాశం కల్పించాలని టీఆర్‌టీ హిందీ పండిట్‌లు బుధవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రంజీవ్ ఆర్ ఆచార్యను కోరారు. టీఆర్‌టీలో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పండిత పరిషత్ అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి విశ్వరూపం అభ్యర్థించారు. అయితే ఎన్‌సీటీఈ నిబంధనలు 2014 నుంచి అమలు చేస్తున్నామని ఆమె వివరించారు. కనీసం 2014 కంటే ముందు హెచ్‌పీటీ పూర్తి చేసిన వారికి అవకాశం ఇవ్వాలని, జీవో 25ను సవరించాలని కోరారు.



రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రంజీవ్ ఆర్ ఆచార్యను కలిసిన హిందీ పండిట్ అభ్యర్థులు

24గంటల విద్యుత్.. ఓ చరిత్ర

కేసీఆర్ పాలనను ఇతర రాష్ట్రాల సీఎంలు అనుసరిస్తున్నారు
ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కోట్లాది రూపాయల కేటాయింపు
డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి



ఇమామ్, మౌజమ్‌లకు చెక్కులు అందిస్తున్న మహమూద్ అలీ, మహేందర్‌రెడ్డి

కొడంగల్: తెలంగాణలో కొనసాగుతున్న కేసీఆర్ పాలనను ఇతర రాష్ట్రాల సీఎంలు అనుసరిస్తూ ముందుకు వెళ్తున్నారని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సలీం పేర్కొన్నారు. బుధవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో కొడంగల్ నియోజకవర్గంలో ఇమామ్, మౌజమ్‌లకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించారన్నారు. 40 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప ఏనాడు వారి సంక్షేమం కోసం ఆలోచించలేదని ఆరోపించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి మస్జీద్‌ల అభివృద్ధితో పాటు మస్జీద్‌లలో సేవలు అందిస్తున్న మౌజమ్‌లు, ఇమామ్‌లకు గతంలో ఎన్నడూ లేని విధంగా గౌరవ వేతనాన్ని అందించి వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలోని మైనారిటీ నాయకులు కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలను తిరస్కరించి టీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని 102 మంది ముస్లిం పెద్దలు, ఇమామ్, మౌజమ్‌లకు రూ.12 లక్షల వేతనాలను చెక్కులను అందించడం హర్షణీయం అన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ పాలనలో విద్యుత్ కోసం ఎదురు చూస్తూ రైతులు రాత్రి వేళల్లో పొలాల దగ్గరే ప్రాణాలు కోల్పోయేవారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ఏర్పడి తీగలపై బట్టలు ఆరేసుకునేందుకు పనికి వస్తాయని ఎద్దేవా చేశారన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్‌ను 24 గంటల పాటు సరఫరా చేస్తూ చరిత్రను తిరగరాశారన్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరాపై నోరు మెదపని కాంగ్రెస్, టీడీపీ నాయకులు పొంతన లేని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. రాబోయే కాలంలో వెనకబడిన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ సందర్భంగా కొడంగల్‌లో రూ.25లక్షల వ్యయంతో ముస్లిం సోదరులకు కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి మరో అడుగు ముందుకు వేస్తూ మరిన్ని అభివృద్ధి పనులతో మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ప్రతి మస్జీద్‌కు రూ.లక్ష చొప్పున నిధులు కేటాయించి మరమ్మతులను చేపడుతూ కృషి చేస్తామన్నారు. మైనారిటీల విద్యాభివృద్ధి కోసం నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలను ప్రారంభించి ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సీఎంను గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికి తాగునీటిని, మిషన్ కాకతీయతో వ్యవసాయానికి సాగు నీరు అందిస్తూ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి, నాయకులు దయాకర్‌రెడ్డి, ముద్దప్ప, వెంకట్‌రెడ్డి, కృష్ణ, మహిపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌యాదవ్, పూనంచంద్ లాహోటి, ఇంతియాజ్, ఎస్ఎం.గౌసన్, సలీం, వాహబ్, ఇసాక్, ముఖ్తార్, ఏకే.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



విష్ణుసహస్రనామ అఖండ పారాయణ ముగింపు సభలో ప్రసంగిస్తున్న పరమాత్మానందస్వామి

ముగిసిన విష్ణుసహస్రనామ అఖండ పారాయణం, యజ్ఞం

తాండూరు : తాండూరులో గీతా సత్సంగ్ సమితి, పట్టణ ఆర్య వైశ్య సంఘం సౌజన్యంతో ఏడు రోజులపాటు జరిగిన శ్రీవిష్ణు సహస్రనామ అఖండ పారాయణ సప్తాహం, యజ్ఞం బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఉత్తర పీఠాధి పతులు పరామాత్మనంద స్వామి పాల్గొని ప్రవచనాలు చేశారు. సనాతన వైదిక ధర్మంలో స్త్రీల పాత్ర, శ్రీమత్‌భగవద్గీత పఠనం, విజ్ఞాన యోగం, ఆత్మబోధను అందించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, అన్ని మందిరాల భజన మండలులు, వివిధ ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు, పారాయణ మండలాల ప్రతినిధులు పాల్గొని తమ ఆధ్యాత్మికతను చాటారు.